

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

రాష్ట్రంలో ఉన్న ప్రతీ కార్మికుడు, ఉద్యోగి కుటుంబానికి తీరని అన్యాయం చేసి, వారి కడుపుపై కొడుతూ... కార్మికులను మానసిక క్షోభకు, ఆందోళనకు గురిచేస్తున్న సైకో రెడ్డి ప్రభుత్వం మనకు అవసరమా? ఈ సారైనా విజ్ఞతతో ఆలోచించాల్సిన సమయం వచ్చింది. సైకో రెడ్డి చేసే విధ్వంసాన్ని కట్టిపెట్టాలి. ప్రజలపై భారం మోపుతూ కార్మిక హక్కులను హరిస్తున్న సైకో రెడ్డిని తరిమికొట్టాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉంది. ఇకనైనా విజ్ఞతతో ఆలోచిద్దాం... అభివృద్ధిని ఆశిద్దాం. - నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2575.8** కి.మీ.

24-8-2023 నడిచిన దూరం: **22.3** కి.మీ.

# అపర భగీరథుడు చంద్రబాబు!

## నాడు దండగ అన్న పట్టిసీమే నేడు జగన్‌కు దిక్కయింది

### సెల్ఫీ చాలెంజ్‌లో యువనేత లోకేష్

దేశచరిత్రలో తొలిసారిగా పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన అపర భగీరథుడు చంద్రన్న అని యువనేత లోకేష్ అన్నారు. గన్నవరం నియోజకవర్గం రంగన్న గూడెం వద్ద గల పట్టిసీమ కాలువ వద్ద యువనేత లోకేష్ సెల్ఫీ తీసుకుని చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నాడు దండగ అన్న పట్టిసీమే నేడు జగన్‌కు దిక్కయిందన్నారు. కృష్ణాడెల్టాలో రైతుల కష్టాలు తీర్చేందుకు కేవలం 11నెలల వ్యవధిలో రూ.1360 కోట్ల వ్యయంతో 2016లో ఈ ప్రాజెక్టును పూర్తిచేశారన్నారు. రికార్డు సమ యంలో పూర్తయిన ప్రాజెక్టుగా కూడా పట్టిసీమ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందింది. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాలోని రైతులకు ఖరీఫ్ సీజన్లో పుష్కలంగా సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టగా, ఈ ప్రాజెక్టు ఫలితాలను 2016-19 నడుమ మూడు సీజన్లలో రైతులు కళ్లారా చూశారు. రోజూ గరిష్టంగా 8500 క్యూసెక్కుల (0.73 టీఎం సీలు) నీటిని తీసుకునేలా డిజైన్ చేసిన పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా ప్రతిఏటా 100 టీఎంసీల మిగులు జలాలను గోదావరి నుంచి కృష్ణానదికి తీసుకునే అవకాశముంది. విధ్వంసక పాలకుడు జగన్ నాలుగేళ్లుగా ఈ ప్రాజెక్టును పట్టించు కోకుండా తాజాగా చేతులుకాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తున్నాడు. దార్శనికుడు చంద్రబాబునాయుడు ముందుచూపుకు నిదర్శనం పట్టిసీమ ప్రాజెక్టు అని లోకేష్ అన్నారు.



టీడీపీ సైకిల్‌కి సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాలు! 5



విభిన్న ప్రతిభావంతులైన ఇద్దరు టీడీపీ కార్యకర్తలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సమకూర్చిన ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను ఒంగోలుకు చెందిన వెన్నబోయిన లక్ష్మీ నారాయణ, మన్నెం వెంకట నాగేంద్రలకు గురువారం మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో అందజేశారు.

## జగన్‌ది పూర్తి మోసకారి సంక్షేమం

- నవ మోసాలుగా మారిన నవరత్నాలు
- దొంగబటన్లు నొక్కుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేశారు
- సొంత ఖజానా నింపుకోవటంపైనే ముఖ్యమంత్రి దృష్టి
- ఐదేళ్ల చంద్రబాబు పాలన సంక్షేమానికి స్వర్ణయుగం
- ఆధారాలతో వివరించిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా

8



## యువ భారతంలో ఉద్యోగాలు పెద్దోళ్లకే!

- ఉద్యోగస్థుల్లో తగ్గిపోతున్న యువకుల వాటా
- భారీగా పెరిగిన పెద్ద వయసు ఉద్యోగస్థులు
- ఏడేళ్లలో పెరిగిన యువకుల సంఖ్యకంటే కోల్పోయిన ఉద్యోగాలెక్కువ

2



**లోపలి పేజీల్లో..**


పోలీసులే తప్పుడు కేసులు పెడతారా: వర్ల 2

మంత్రి నాగార్జునపై చర్యలు తీసుకోవాలి: ఆనందబాబు 2

అధికారులు జాగ్రత్తగా పని చేయాలి: పయ్యావుల 8

ఎన్నికలు వస్తున్నాయనే ఉత్తుత్తి శంకుస్థాపనలు: గుమ్మడి సంధ్యారాణి 10

టై బ్రేకర్‌లో పోరాడి ఓడిన ప్రజ్ఞానంద.. 16

బ్రిక్స్‌లోకి కొత్తగా మరో ఆరు దేశాలు 17



## బత్తిని హరినాథ్ గౌడ్ మృతి బాధాకరం చంద్రబాబు సంతాపం

అమరావతి: తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా అస్తమా బాధితులకు ప్రతి ఏటా మృగశిర కార్తె ప్రారంభం రోజు చేప ప్రసాదం పంపిణీ చేసే బత్తిని సోదరులలో ఒకరైన బత్తిని హరినాథ్ గౌడ్ మరణం విచారకరమని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా దశాబ్దాలుగా, నిష్టతో బత్తిని సోదరులు పంపిణీ చేసే చేప ప్రసాదం స్వీకరించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చేవారు. ప్రజల నమ్మకాన్ని, బత్తిన సోదరులు చేస్తున్న సామాజిక సేవను గౌరవిస్తూ... నాడు ప్రభుత్వ పరంగాను, వ్యక్తిగతంగాను చేప ప్రసాదం పంపిణీకి సహకరించిన రోజులు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. హరినాథ్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో చంద్రబాబు పేర్కొన్నారు.

### మంత్రి నాగార్జునపై
## చర్యలు తీసుకోవాలి

**కేంద్ర ఎన్నికల సంఘానికి ఆనందబాబు ఫిర్యాదు**



అమరావతి: ఎన్నికల సంఘం ఆదేశాలను, నిబంధనలను ఉల్లంఘించేలా ప్రత్యర్థుల ఓట్లు తొలగించాలని వైకాపా కార్యకర్తలను రెచ్చగొట్టేలా మాట్లాడిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మేరుగ నాగార్జునపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజా మంత్రి నక్కా ఆనందబాబు ఫిర్యాదు చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రి మేరుగ నాగార్జున వేమూరు ఎంపీడీ.ఓ ఆఫీసులో నిబంధనలకు విరుద్ధంగా పార్టీ సమావేశం ఏర్పాటు చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ సమావేశంలో వైకాపా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ నియోజక వర్గంలోని ప్రతి మండలంలోనూ 4వేల ఫామ్-7 అప్లికేషన్లు పెట్టి ప్రత్యర్థుల ఓట్లు తొలగించాలని చెప్పారు. ఇంటింటి ఓట్ల సర్వే సమయంలో ఇళ్లలో లేని వారి ఓట్లు తొలగించాలని సైతం చెప్పారు. వైకాపా కార్యకర్తలను రెచ్చగొట్టి ప్రత్యర్థుల ఓట్లు తొలగించాలని చూడటం దుర్మార్గం. ఇది ఎన్నికల సంఘం అదేశాలకు, నియమ, నింబంధనలకు పూర్తి విరుద్ధం. ఓటర్ అర్హతలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాన్ని పార్టీ సమావేశానికి వాడుకొని, ఆ సమావేశంలో ఓట్లు తొలగించాలని కార్యకర్తలను రెచ్చగొట్టడం చట్టవిరుద్ధం. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో ఆనందబాబు కోరారు.

### అల్లు అర్జున్, ఇతర విజేతలకు
## చంద్రబాబు శుభాభినందనలు




కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలనచిత్ర అవార్డుల్లో అనేక అవార్డులను సాధించి తెలుగు చలనచిత్ర రంగానికి విశిష్ట గుర్తింపును తెచ్చిన విజేతలందరికీ టీడీపీ అధినేత నారా చంద్ర బాబునాయుడు ట్విట్టర్ వేదికగా శుభాభినందనలు తెలిపారు. ఉత్తమ నటుడు అవార్డును గెలుచుకున్న అల్లు అర్జున్‌కు శుభా కాంక్షలు. అలాగే వివిధ విభాగాల్లో అవార్డులు సొంతం చేసు కున్న 'ఆర్‌ఆర్‌ఆర్', 'ఉప్పెన', 'కొండ పొలం' చిత్రాల దర్శక నిర్మాతలకు, సాంకేతిక నిపుణులకు... ఉత్తమ విమర్శకుడుగా ఎంపికైన పురుషోత్తమాచార్యులుకు అభినందనలు అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# యువ భారతంలో ఉద్యోగాలు పెద్దోళ్లకే!

- ఉద్యోగస్థుల్లో తగ్గిపోతున్న యువకుల వాటా
- భారీగా పెరిగిన పెద్ద వయసు ఉద్యోగస్థులు
- ఏడేళ్లలో పెరిగిన యువకుల సంఖ్యకంటే కోల్పోయిన ఉద్యోగాలెక్కువ

భారతదేశం ప్రపంచంలో యువదేశంగా పిలవ బడుతోంది. అత్యధిక యువశక్తి కలిగివుండటం పలు విధాలుగా దేశ ఉన్నతికి ప్రయోజనకరమని.. యువతకు తగుఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఉత్పాదక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటే ప్రగతి రథం పరుగులు తీస్తుందని నిపుణుల అభిప్రాయం.

అగస్టు 15న ఎర్రకోటపై నుంచి చేసిన ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత యువ శక్తి గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. పలుదేశాల్లో వయసు మీరినవారు ఎక్కువగా ఉంటే మన దేశంలో అధిక జనాభా యువకులవటం మన అదృష్టమని.. ఏ దేశంలో యువతకు అందని అవకాశాలు మన యువశక్తికి లభిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

**వాస్తవాలేమిటి?**

ఒకే విశ్లేషణ ప్రకారం.. యువభారతంలో ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందినవారిలో ఎక్కువ శాతం 45ఏళ్ల పైబడిన వయసు ఉన్నవారేనని వెల్లడైంది. 30ఏళ్ల లోపు ఉన్నవారి జనాభా పెరుగుతున్నా పెరిగిన జనాభా కంటే ఉద్యోగాలు కోల్పోయిన వారే ఎక్కువగా ఉంటున్నారు. పర్యావసానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందిన వారిలో యువకుల వాటా క్రమేపి తగ్గుతోంది.

2016-17లో ఉద్యోగాలు ఉన్న వారిలో 15-29 సంవత్సరాల వయసున్నవారు 25 శాతం కాగా.. అది 2020-21కి 18 శాతానికి, 2022-23కి 17 శాతానికి పడిపోయింది. ఈ ఏడేళ్లలో ఈ వయసు ఉన్నవారి జనాభా 35.49 కోట్ల నుంచి 38.13 కోట్లకు.. అనగా 2.64 కోట్లు పెరిగింది. అయితే.. దిగ్భ్రాంతి కలిగించే విధంగా ఈ వయసు గ్రూపులో ఉద్యోగాలు ఉన్నవారి సంఖ్య 10.34 కోట్ల నుండి 7.10 కోట్లకు దిగి 3.24 కోట్ల తగ్గుదల కనిపించింది.. ఉద్యోగులైన యువకుల్లో ఈ ఏడేళ్లలో ఈ విధంగా 31 శాతం క్షీణత ఆందోళన కలిగించే విషయం.

అదే సమయంలో 30 నుంచి 45 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు మొత్తం ఉద్యోగస్థుల్లో 38 శాతం నుంచి స్వల్పంగా 33శాతానికి తగ్గారు.

అయితే 2016-17లో 45 ఏళ్లకు పైబడి వయసు ఉన్న వారు మొత్తం ఉద్యోగస్థుల్లో 37 శాతం ఉండగా.. 2022-23 నాటికి భారీగా పెరిగి 49 శాతానికి చేరుకుంది.

**ఎంప్లాయిమెంట్ రేటు**

ఒక వయసు వర్గంవారు వంద మంది ఉంటే వారిలో పది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తే ఆ వర్గంవారి ఎంప్లయిమెంట్ రేటును పది శాతంగా గుర్తిస్తారు. ఈ విధంగా చూసినప్పుడు 2016-17లో 15-29 సంవత్సరాల వయసు ఉన్నవారి ఎంప్లాయిమెంట్ రేటు 29శాతం కాగా.. అది భారీగా తగ్గి 22-23 నాటికి 19 శాతానికి పడిపోయింది. 45ఏళ్ల పైబడినవారిలో 47 శాతం నుండి స్వల్పంగా తగ్గి 44 శాతానికి చేరుకుంది.

అయితే.. 55-59 సంవత్సరాల వయసు కలిగినవారి ఎంప్లాయిమెంట్ రేటు 2016-17లో 50 శాతం ఉండగా అది 2022-23కి 54 శాతానికి చేరుకుంది. వయసు పరంగా వివిధ కేటగిరిల్లో ఎంప్లాయిమెంట్ రేటు పెంచుకుంది ఈ వర్గం మాత్రమే.

సెంటర్ ఫర్ మానటరింగ్ ఇండియన్ ఎకానమి వారు దేశంలో వర్క్ ఫోర్స్ గురించి సేకరించిన సమాచారం ఆధారంగా ప్రముఖ ఆంగ్ల దిన పత్రిక 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఈ విశ్లేషణ చేసింది.

ఈ విశ్లేషణ ద్వారా.. యువకులు జాబ్ మార్కెట్‌లో తగు అవకాశాలు పొందలేకపోతున్నారని.. యువశక్తితో కూడిన భారత దేశంలో వయసు ఎక్కువగా ఉన్నవారు పెరుగుతున్నారని అర్థమౌతోంది. యువశక్తి బలాబలాలతో దేశ ఆర్థిక రథాన్ని పరుగులెత్తించాలంటే వారి శక్తి సామర్థ్యాలను తగు మేర వినియోగించుకోవాలని.. అందుకు సరైన అవకాశాలు యువతకు కల్పించే విధంగా పలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని నిపుణుల అభిప్రాయం.

### దళితుల అసైన్డ్ భూములు ఆక్రమించుకున్న
# బ్రహ్మానాయుడిని వైసీపీ నుండి బహిష్కరించండి: వర్ల

**కేసు పెట్టి అరెస్టు చేయాలని ముఖ్యమంత్రికి ఫిర్యాదు**



అమరావతి: వినుకొండలో దళితులకు చెందిన అసైన్డ్‌భూములను బలవంతంగా ఆక్రమించుకున్న వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. బ్రహ్మానాయుడిని తక్షణం ఎమ్మెల్యే పదవి నుండి తప్పించాలని గురువారం ముఖ్యమంత్రికి రాసిన లేఖలో వర్ల రామయ్య కోరారు. 175 ఎకరాల అసైన్డ్ భూములను బ్రహ్మానాయుడు దళితుల నుంచి బలవంతంగా లాక్కున్నారు. వినుకొండ నియోజకవర్గంలోని బ్రాహ్మణపల్లెలో వత్సా ఫుడ్ పార్క్ నిర్మాణం కోసం దళితుల భూములను ఆక్రమించుకున్నారు. జరిగిన అన్యాయంపై పేద దళితులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదు. పోలీసులు, రెవెన్యూ అధికారులు బాధితులకు న్యాయం చేయకపోగా ఎమ్మెల్యేకు సహకరించారు. న్యాయం కోసం దళితులు చివరికి హైకోర్టును ఆశ్రయించారు. అసైన్డ్ భూముల ఆక్రమణపై సమగ్ర విచారణ చేసి మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. మీ పార్టీ శాసనసభ్యుడైన బొల్లా బ్రహ్మానాయుడు దళితుల భూములను ఆక్రమించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రాకారం బ్రహ్మానాయుడు శిక్షార్హులు. బొల్లా బ్రహ్మానాయుడిపై వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించండి. బ్రహ్మానాయుడిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయించండి. నా ఎస్సీలు, నా ఎస్టీలు అని నిత్యం జపం చేసే ముఖ్యమంత్రి అణగారిన వర్గాల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వర్ల డిమాండ్ చేశారు.

### భవన యజమానులను
# నిలువునా మోసం చేస్తున్న కిలారు రోశయ్య

**రోడ్డు విస్తరణ పనులతో అడ్డగోలు కూల్చివేతలు ◆ నష్టపోతున్న బాధితులకు పరిహారం అందించాలని టీడీపీ నేత ధూళిపాళ్ల డిమాండ్**



పొన్నూరు (చైతన్యరథం): గుంటూరు జిల్లా పొన్నూరులో రోడ్డు విస్తరణలో నష్టపోతున్న బాధితులకు పరిహారం అందించి తరువాత పనులు మొదలుపెడితే బాగుంటుందని, అడ్డగోలుగా పడగొడితే సహించమని టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర హెచ్చరించారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన బాధితులకు అందించే పరిహారం వివరాలను తెలియజేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం టీపీఓ సెక్షన్లో బైఠాయించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి వచ్చిన అనుమతులు, అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల కాపీలను బయటపెట్టాలని నిలదీశారు. రోడ్డు విస్తరణ కోసం పడగొట్టిన భవన యజమానులలో ఇప్పటికీ చాలామందికి నష్టపరిహారం చెల్లించలేదని అన్నారు. భవనాలు కూల్చి 15 రోజులు గడుస్తున్నా పరిహారం చెల్లించకపోవడంపై ధూళిపాళ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఉందనే అహంకారంతోనే నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా భవనాలను కూల్చారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణకు ముందు ప్రతి ఇంటికి వెళ్లి నన్ను నమ్మండి అని నమ్మించిన ఎమ్మెల్యే భవన యజమానులను నిలువునా మోసం చేశారని అన్నారు. అధికారపార్టీ నేతలు చెప్పినట్లు అధికారులు భవనాలు కూల్చారని.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రతి అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ పోరాటం చేస్తామని ధూళిపాళ్ల హెచ్చరించారు.





గన్నవరం నియోజకవర్గంలో

# యువనేతకు బ్రహ్మరథం

## అడుగడుగునా లోకేష్‌కు ఆత్మీయ స్వాగతం

## నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించిన పాదయాత్ర





గన్నవరం: అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా జనగళమే యువగళమై సాగుతున్న యువనేత నారా లోకేష్ పాదయాత్రకు గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా యువనేతకు గన్నవరం ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. 193వరోజు యువగళం పాదయాత్ర అంపాపురం క్యాంప్ సైట్ నుంచి గురువారం ఉదయం ప్రారంభమైంది. దారిపొడవునా మహిళలు యువనేతకు హారతులిస్తూ నీరాజనాలు పలికారు. వివిధవర్గాల ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కరెంటు బిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలు మోయలేని విధంగా తయారయ్యాయని మహిళలు యువనేతకు చెప్పారు. మరికొద్దినెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలను పరిష్కరిస్తుందని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. పోలవరం కాలువ భూములు కోల్పోయిన రైతులు, ఆయిల్ పామ్ రైతులు, వివిధ గ్రామాల ప్రజలు యువనేతకు సమస్యలను విన్నవించారు. మల్లవల్లిలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో పరిశ్రమలు తెచ్చి స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. అంపాపురం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర... కోడూరుపాడు, వీరవల్లి, రంగన్నగూడెం, సింగన్నగూడెం, మల్లవల్లి, కొత్తమల్లవల్లి మీదుగా నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నేతృత్వంలో యువనేతకు ఘనస్వాగతం లభించింది. అనంతరం యువగళం పాదయాత్ర మీర్జాపురం శివారు క్యాంప్ సైట్ కు చేరుకుంది. 193వరోజు యువనేత లోకేష్ 22.3 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు నడిచిన మొత్తం దూరం 2575.8 కి.మీ.లు పూర్తయింది. శుక్ర, శనివారాల్లో యువనేత లోకేష్ నూజివీడు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.








# టీడీపీ సైకిల్‌కి సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాలు!

- జేసీబీ పాలనలో పరిశ్రమలు పారిపోతున్నాయి
- ఇండస్ట్రియల్ ఎస్టేట్ బాధితులకు న్యాయం చేస్తాం
- కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం
- మల్లవల్లిలో 100 ఎకరాల్లో పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం
- రచ్చబండ కార్యక్రమంలో యునేత నారా లోకేష్









గన్నవరం: టీడీపీ సైకిల్‌కి సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాలు.. రూ.200 పెన్షన్‌ని రూ.2000కి పెంచింది టీడీపీ.. పండుగ కానుకలు, పెళ్లి కానుక, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది టీడీపీ.. మల్లవల్లిలో భూములు కాపాడి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేసింది టీడీపీ అని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం మల్లవల్లిలో గురువారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మల్లవల్లిలో 1400 ఎకరాలను కొంత మంది నాయకులు కొట్టేయడానికి ప్రయత్నిస్తే మేం పోరాడాం. జగన్ విధ్వంసంతో పరిపాలన మొదలు పెట్టాడు. ప్రజావేదిక కూల్చి పరిపాలన మొదలు పెట్టాడు. సైకో జగన్‌ది జేసీబీ పరిపాలన. మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 75వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేవలం సైకో పాలన వలన పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. అశోక్ లేలాండ్ లాంటి అనేక కంపెనీలు తీసుకొస్తే జగన్ ఆ కంపెనీలను తరిమేస్తున్నాడు.

## అధికారంలోకి వచ్చాక ధరలు తగ్గిస్తాం

నిరుపేద కుటుంబాలకు ఇవ్వడానికి టీడీపీ ప్రభుత్వం మల్లవల్లిలో 100 ఎకరాలు కేటాయించింది. జగన్ ప్రభుత్వం వచ్చాక కనీసం ఆ భూముల్లో పేదలకు ఇళ్లు కట్టలేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మల్లవల్లిలో పేదలకు కేటాయించిన 100 ఎకరాల్లో పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. జగన్ పాలనలో బాదుడే బాదుడు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు, పెట్రోల్ , డీజిల్ ధరలు, చెత్త పన్ను, ఇంటి పన్ను విపరీతంగా పెంచేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలు, పెంచిన పన్నులు, విద్యుత్ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ తగ్గిస్తాం.

## భవిష్యత్తుకు గ్యారంటీ అమలుచేస్తాం

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో మహిళలకి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. ఆడ బిడ్డ నిధి కింద మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం. ఆర్టీసి లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి విద్యకు సహాయం అందిస్తాం. ఒక బిడ్డ ఉంటే రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు ఇస్తాం. మల్లవల్లి లో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజ్ ఏర్పాటు చేస్తాం. సురక్షిత తాగునీరు అందిస్తాం. మల్లవల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ కి పెద్ద ఎత్తున కంపెనీలు తీసుకొచ్చి స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తాం. వ్యవసాయానికి ఎన్టీఆర్ జలకళ ద్వారా బోర్లు ఏర్పాటు చేస్తాం. మల్లవల్లి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేస్తాం. సైకిల్ పాలన కావాలా లేక జేసీబీ పరిపాలన కావాలో మీరు ఆలోచించండి. మల్లవల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ బాధితులకు న్యాయం చేసే బాధ్యత నాది. అర్హులు అందరికీ న్యాయం చేస్తాం. యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ... మల్లవల్లి గ్రామంలో భూముల సమస్య నాకు తెలుసు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

## మల్లవల్లి గ్రామస్తులు మాట్లాడుతూ...

టీడీపీ హయాంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేశారు. పేదలకు ఇళ్లు కట్టడానికి 100 ఎకరాలు కేటాయించారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ భూముల్లో వైసీపీ నేతలు మట్టి తవ్వుకుంటున్నారు తప్ప ఇళ్లు కట్టలేదు. టీడీపీ హయాంలో పసుపు కుంకుమ కింద 20 వేలు ఇచ్చారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం లో మాకు సాయం అందలేదు. ఉన్న పండుగ కానుకలు కూడా జగన్ ప్రభుత్వం ఆపేసింది. ఇళ్లు నిర్మించుకున్న వారికి జగన్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వడం లేదు. గ్రామంలో కొన్ని కాలనీల్లో సిసి రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు లేదు. జగన్ ప్రభుత్వం మల్లవల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ని నాశనం చేసింది. మాకు ఉద్యోగాలు లేకుండా చేశారు. ఉన్న కంపెనీలు అన్ని ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. జగన్ పాలనలో 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించిన అశోక్ లేలాండ్ కంపెనీ వెళ్ళిపోయింది. గ్రామంలో వైఎస్ఆర్ జలకళ కింద బోర్లు వేస్తాం అని లంచం తీసుకొని బోర్లు వెయ్యకుండా మోసం చేశారు.





















### పోలవరం, ఏలూరు కాలువలు

# అనుసంధానం చేయాలి

### అంపాపురం గ్రామస్తులు

గన్నవరం నియోజకవర్గం అంపాపురం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ పాలనలో పోలవరం కాల్వ నుండి ఏలూరు కాల్వ అనుసంధానానికి చర్యలు చేపట్టారు. ఈ పనుల నిమిత్తం అప్పట్లో రూ.15కోట్లు మంజూరు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను రద్దు చేసింది. పోలవరం కాల్వను ఏలూరు కాల్వలో కలపడం వల్ల చాలా ఉపయోగాలున్నాయి. ఏలూరు పట్టణానికి త్రాగు, సాగు నీరు పుష్కలంగా అందుతుంది. మా గ్రామంలోని మల్లిగాని చెరువు రిజర్వాయర్ కూడా పుష్కలంగా నిండుతుంది. మీరు అధికారంలోకి వచ్చాక నిలిచిపోయిన పనులను పూర్తిచేయాలని కోరుతున్నాం.

**అధికారంలోకి వచ్చాక తప్పకుండా చేస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. కనీసం ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోకపోవడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. పులిచింతల,గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోతే పట్టించుకునే దిక్కులేదు. టీడీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,294కోట్లు ఖర్చుచేస్తే, వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాలుగోవంతు ఖర్చుచేయలేదు. అధికారంలోకి వచ్చాక ఏలూరు కాలువకు పోలవరం కాలువను అనుసంధానం చేస్తాం.

# పాఠశాల నిర్మించాలి

### కోడూరుపాడు గ్రామస్తులు

గన్నవరం నియోజకవర్గం కోడూరుపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో గతంలో ఆర్.సీ.ఎం పాఠశాల ఉండేది. ఈ పాఠశాలను వైసీపీ ప్రభుత్వం వచ్చాక రద్దు చేసింది. మా గ్రామానికి ఎంపీపీ స్కూలు మంజూరు అయ్యింది. సర్వే నంబర్ 91లో పాఠశాల నిర్మాణానికి పంచాయతీ తీర్మానం చేసింది. కానీ సర్వే చేయకపోవడం వల్ల నిర్మాణం ఆగిపోయింది. మీరు అధికారంలోకి వచ్చాక పాఠశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

**పాఠశాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మిషనరీలకు చెందిన వేలకోట్ల ఆస్తులను కొట్టేసేందుకు విలీనం పేరుతో డ్రామాకు తెరలేపారు. పాఠశాలల విలీనంతో జగన్ తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల 4లక్షలమంది గ్రామీణ విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. చిన్న పిల్లలు కిలోమీటర్ల మేర వెళ్లి విద్యాభ్యాసం చేయలేక చదువు మానేస్తున్నారు. పాఠశాల నిర్మాణం చేపట్టలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉండడం దుర్మార్గం. టీడీపీ అధికారంలోకి వచ్చాక పాఠశాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

# ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

### రంగన్నగూడెం గ్రామస్తులు

గన్నవరం నియోజకవర్గం రంగన్నగూడెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వీరవల్లి-రంగన్నగూడెం గ్రామాల మధ్య 332క్రాసింగ్ గేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా ప్రారంభించాలి.

వీరవల్లి-వట్టిగుడిపాడు రోడ్డు 7మీటర్ల వెడల్పుకు పెంచి నిర్మించాలి. రంగన్నగూడెం-వేలేరు వెళ్లే మండల పరిషత్ లింకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి. రంగన్నగూడెం గ్రామంలోని అంతర్గత రోడ్లను సీసీరోడ్లుగా మార్చాలి.

పోలవరం కుడి ప్రధాన కాలువ 129 కి.మీ వద్ద స్లూయిస్ నిర్మించాలి. పోలవరం కుడి ప్రధాన కాలువ 130కి.మీ వద్ద ఆర్ అండ్ రోడ్డు ప్రక్కన స్లూయిస్ నిర్మించాలి.

**నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం**

జగన్మోహన్ రెడ్డి చేతగాని, దివాలా కోరు పాలన గ్రామాలకు శాపంగా పరిణమించింది. గ్రామపంచాయితీలకు కేంద్రం ఇచ్చిన ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.9వేలకోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయి, కనీసం మంచినీళ్లు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. గత టిడిపి హయాంలో 25వేల కిలో మీటర్ల సీసీ రోడ్లు, 30లక్షల ఎల్.ఈ.డీ వీధిదీపాలు వేశాం. గ్రామాల్లో రోడ్లు, లింకు రోడ్లు, ఇంటర్నల్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వైసీపీ పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం. పోలవరం కుడి ప్రధాన కాలువపై అవసరమైన ప్రాంతాల్లో స్లూయిస్ లు నిర్మిస్తాం.

# సేకరించిన భూములకు డబ్బులు ఇవ్వలేదు:

### బాపులపాడు మండల రైతులు

గన్నవరం నియోజకవర్గం వీరవల్లిలో బాపులపాడు మండల రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పోలవరం కుడి ప్రధాన కాలువకు టీడీపీ ప్రభుత్వం భూములు సేకరించింది. గతంలో సేకరించిన భూములకు ఎకరాకు రూ. 10లక్షలు ఇస్తామని జగన్ మాటిచ్చారు. దీనికి సంబంధించిన జీఓ కూడా ఇచ్చారు కానీ నేటికి ఒక్క పైసా రైతులకు ఇవ్వలేదు. పోలవరం కుడి కాలువ నుండి ప్రతి గ్రామం వద్ద కాలువకు స్లూయిస్ ఏర్పాటు చేయాలి. బాపులపాడు,పెదపాడు,నూజివీడు మండలాలను కలిపే ప్రధాన రహదారి పనులను టీడీపీ ప్రభుత్వం రూ. 4. 35కోట్లతో ప్రారంభించింది. బాపులపాడు మండలంలో త్రాగునీటి పైలెట్ ప్రాజెక్టులు అభివృద్ధి చేసి నీరు అందించాలి. పామాయిల్ రైతులకు దిగుబడి తగ్గిపోయి నష్టపోతున్నారు. వైసీపీ ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి ద్వారా అదుకుంటామని చెప్పి మోసం చేసింది. డెల్టా పరిరక్షణ కోసం గన్నవరం, గుడివాడ, దెందులూరు నియోజకవర్గాల్లో సాగు,త్రాగునీటికి చర్యలు తీసుకోవాలి. దీనికోసం పోలవరం కాలువ, బందారుగూడెం నుండి అంపాపురం వద్ద ఏలూరు కాలువకు లింకు ఛానల్ ఏర్పాటు చేయాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

**రైతుల సమస్యలను పరిష్కరిస్తాం**

ముఖ్యమంత్రి జగన్‌కు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ రైతులను ఆదుకోవడంపై లేదు. రైతులకు సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో వైసీపీ సర్కారు విఫలమైంది. ఎన్నికల సమయంలో ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకుంటామని చెప్పిన జగన్ ఆ తర్వాత పట్టించుకోలేదు. జగన్ అనాలోచిత చర్యల కారణంగా రైతు ఆత్మహత్యల్లో ఏపీని 3వస్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో నిలిచింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక బాపులపాడు రైతుల సమస్యలను పరిష్కరిస్తాం. పోలవరం కుడికాల్వ నిర్వాసిత రైతులకు పరిహారం అందజేస్తాం. చెరువులకు నీరు అందించేందుకు గ్రామాల వద్ద స్లూయిస్ లు ఏర్పాటు చేస్తాం. బాపులపాడు మండలంలో తాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి నీరు అందిస్తాం.









# కమ్యూనిటీ హాలు నిర్మించాలి

## గౌడ సామాజికవర్గీయులు

గన్నవరం నియోజకవర్గం సింగన్నగూడెం గౌడ సామాజికవర్గీయులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో గౌడ సామాజికవర్గం అధికంగా ఉన్నాం, మాకు కమ్యూనిటీ హాలు నిర్మించాలి. గ్రామంలోని గౌడ కులస్తులకు పనిముట్లు అందించాలి. కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డులు, సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి. సింగన్న గ్రామంలోని ఎట్టివాగుపై 7కి.మీ వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి. గ్రామంలో ఇంటర్నల్ రోడ్లను సీసీరోడ్లుగా మార్చాలి. గూడెం రెవెన్యూ గ్రామానికి ప్రత్యేకంగా ఫెయిర్ అడంగల్ మంజూరు చేయాలి.

**గౌడ కులస్తులను ఆదుకుంటాం**

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గౌడలతోపాటు అన్ని బీసీ కులాలకు నిర్లక్ష్యం చేశారు. కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి తీరని అన్యాయం చేశాడు.

బీసీలకు చెందాల్సిన రూ.75,790 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన బీసీ ద్రోహి జగన్. టీడీపీ అధికారంలోకి వచ్చాక సింగన్నగూడెంలో గౌడలకు కమ్యూనిటీ హాలు నిర్మిస్తాం. గౌడ కులస్తులకు అదరణ పథకం ద్వారా పనిముట్లు అందిస్తాం. కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డులుఇచ్చి సబ్సిడీ రుణాలు, చంద్రన్నబీమా అమలుచేస్తాం. ఎట్టివాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపడతాం. గ్రామాల్లో ఇంటర్నల్, లింకు రోడ్ల నిర్మాణం చేపడతాం.

# నీరందక మెట్టప్రాంతంగా మారింది

## మల్లవల్లి గ్రామస్తులు

గన్నవరం నియోజకవర్గం మల్లవల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం సాగర్ కాలువ చివరలో ఉన్నా నీరందక మెట్టప్రాంతంగా తయారైంది. బోరుబావులతో పంట సాగుచేద్దామన్నా సాధ్యం కావడంలేదు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా బోరుబావుల్లో నీటి మట్టం పెరుగుతుందని ఆశించినా ఫలితం శూన్యం. మామిడి మినహా మిగతా పంటలు పండాలంటే వర్షాలపై ఆధారపడాల్సివస్తోంది. మామిడి తోటలు కూడా నీటి సదుపాయం లేక దిగుబడి సరిగా రావడం లేదు, పండిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతులకు ఎలాంటి సబ్సిడీలు, రుణాలకు వడ్డీ రాయితీలు రావడం లేదు. మల్లవల్లి ప్రాంతంలో ఏపీఐఐసీకి చెందిన 9,474ఎకరాల భూమి ఉంది. పరిశ్రమల ఊసే లేదు. గ్రామంలో రోడ్లు శిథిలావస్థకు చేరాయి, డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్లపైనే నిల్వ ఉంటోంది. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

**కాలువ చివరి భూములకూ నీరందిస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ప్రాజెక్టుల గేట్లకు గ్రీజుకూడా పెట్టలేని దుస్థితిలో పులిచింతల, గుండ్లకమ్మ వంటి ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయి. టిడిపి అధికారంలోకి వచ్చాక సాగర్ కాల్వల ఆధునీకరణ ద్వారా కాల్వ చివరి భూములకు నీరిస్తాం. రైతులకు గత ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. గత నాలుగేళ్లుగా జగన్ ప్రభుత్వం పాడుబెట్టిన మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్కును పునరుద్ధరించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీవంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

# చెరువు పనులను పూర్తిచేయాలి:

## మీర్జాపురం ప్రజలు

నూజివీడు నియోజకవర్గం మీర్జాపురం ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.
మా గ్రామంలో పెద్ద చెరువు ఉంది. దీన్ని స్టోరేజ్ ట్యాంకుగా చేసేందుకు టీడీపీ పాలనలో ప్రయత్నాలు జరిగాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ పనులకు సంబంధించిన ప్రతిపాదనలను పాతరేసింది. ఈ చెరువు నిండితే నూజివీడు, బాపులపాడు, ముసునూరు, పెదపాడు మండలాల్లోని 45గ్రామాలకు భూగర్భ జలాలు పెరిగి, సాగు, తాగునీటి కష్టాలు తీరుతాయి. మీరు అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న ఈ చెరువు పనులను పూర్తిచేయాలి.

**పెద్దచెరువును స్టోరేజ ట్యాంకుగా అభివృద్ధి చేస్తాం**

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక చిన్ననీటి వనరులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చిన్ననీటివనరుల అభివృద్ధికి రూ.18,250 కోట్లు ఖర్చుచేశాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక మీర్జాపురం పెద్దచెరువును స్టోరేజి ట్యాంకుగా అభివృద్ధి చేస్తాం. నాలుగుమండలాల రైతుల సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తాం.

# సబ్సిడీలు ఇప్పించి ఆదుకోవాలి

## ఆయిల్ పామ్ రైతులు

కృష్ణాజిల్లా ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కొత్తమల్లవల్లిలో యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ పామ్ మీద దిగుమతి సుంకాన్ని పూర్తిగా తగ్గించడంతో రైతులు ఫ్యాక్టరీలకు పంపే ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ధర టన్ను రూ.23,365 నుండి రూ.12,844కు పడిపోయింది. 2000-2001లో ఆయిల్ పామ్ రైతులకు టన్నుకు రూ.450 సబ్సిడీ ఇచ్చి చంద్రబాబు ఆదుకున్నారు. 2016-2017 సమయంలో ఆయిల్ పామ్ ధరలు పడిపోయిన సమయంలో రూ.20కోట్లు, రూ.25కోట్లు, రూ.45కోట్లు మూడు దఫాలుగా కేటాయించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించారు. తెల్లదోమ వల్ల గత రెండేళ్లుగా దిగుబడి 30శాతం తగ్గిపోయింది. తెలంగాణ ప్రభుత్వం ఈ పంటకు అన్ని రకాల సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తోంది. ఏపీలో రైతులను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ కాంపోనెంట్ ఇవ్వకపోవడంతో కేంద్రం ఇచ్చే కాంపోనెంట్ ను కోల్పోతున్నాం. 2017లో కేంద్ర వ్యవసాయ ఉత్పత్తి ధరల నిర్ణాయక కమిషన్(సీఏసీపీ) ఆయిల్ పామ్ రైతులకు టన్నుకు ఉత్పత్తి వ్యయాన్ని రూ.10,035గా నిర్ణయించింది. నేటి పరిస్థితుల్లో పెరిగిన ఎరువులు, కూలి, ట్రాక్టర్ విడిభాగాలు, పురుగు మందుల ధరలతో బేరీజువేస్తే టన్నుకు రూ.18వేలు ఇస్తేనే గిట్టుబాటు అవుతుంది. మీరు అధికారంలోకి వచ్చాక రైతులకు మద్దతు ధర టన్నుకు రూ.18వేలు ఇప్పించాలి. మొక్కల నుండి సాగు చేసి పంట తరలించే వరకు అన్ని రకాల సబ్సిడీలు ఇప్పించి ఆదుకోవాలి.

**సబ్సిడీలన్నీ పునరుద్ధరిస్తాం**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అస్తవ్యస్త పాలన కారణంగా ఆయిల్ పామ్ రైతులేగాక అన్నిరకాల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. దేశం మొత్తమ్మీద ఏపి రైతులు అప్పుల్లో మొదటిస్థానంలో ఉన్నారు. టీడీపీ పాలనలో ఆయిల్ పామ్ రైతులను అన్ని విధాలా ఆదుకున్న చరిత్ర చంద్రబాబుది. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆయిల్ పామ్ రైతులకు గతంలో ఇచ్చిన సబ్సిడీలన్నీ పునరుద్ధరిస్తాం. రాష్ట్ర కాంపోనెంట్ ను సకాలంలో అందించి, కేంద్రం కాంపోనెంట్ ను రైతులకు అందించేలా చర్యలు చేపడతాం. ఆయిల్ పామ్ గిట్టుబాటు ధరపై కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం.









# జగన్‌ది పూర్తి మోసకారి సంక్షేమం



అమరావతి: సంక్షేమ పథకాలతో పేదల్ని లక్షాధికారుల్ని చేశానని ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్న జగన్ రెడ్డి మాటలకు, క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వ పనితీరుకి ఎక్కడా పొంతన లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. ఈ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల తీరుని, 2014 - 19 మధ్య టీడీపీ ప్రభుత్వం అమలుచేసిన వాటిని సరిపోల్చి, ఆధారాలతో సహా జగన్ రెడ్డి మోసకారి సంక్షేమాన్ని నిరూపిస్తామని సవాల్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం మొత్తం బడ్జెట్ నిధుల్లో సంక్షేమానికి 20 శాతం ఖర్చుచేస్తే, జగన్ రెడ్డి 15శాతం కూడా ఖర్చుచేయలేదని స్పష్టం చేశారు. ఐదేళ్ల చంద్రబాబు పాలన మొత్తం సంక్షేమ పథకాలతో కూడిన స్వర్ణ యుగమనే చెప్పాలి. అనాడు ఐదేళ్లలో మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ.7లక్షల కోట్లు అయితే, జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో మొత్తం బడ్జెట్ రూ.9.40 లక్షల కోట్లు. ఈ ప్రభుత్వంలో ఇప్పటివరకు మొత్తం బడ్జెట్ వ్యయం రూ.2.40 లక్షల కోట్లు పెరిగింది. టీడీపీ ప్రభుత్వం మొత్తం బడ్జెట్‌లో 20 శాతం నిధుల్ని ఎస్సీ.. ఎస్టీ... బీసీ.. మైనారిటీ వర్గాలు.. మహిళల సంక్షేమానికి కేటాయించింది. దొంగబటన్లు నొక్కుతూ, ప్రజలకు అవాస్తవాలు చెబుతున్న జగన్‌రెడ్డి పేదవాళ్లకు గోరంత సాయం చేస్తూ, కొండంత ప్రచారం చేసుకుంటున్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసిన జగన్‌రెడ్డి అదే సమయంలో సొంత ఖజానా నింపుకుంటున్నారు. వందలకోట్ల ప్రజాధనంతో సాక్షి మీడియాలో తప్పుడు సమాచారంతో కూడిన ప్రకటనలు ఇస్తున్నారని బొండా మండిపడ్డారు.

టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమపథకాల అమలు తీరుతెన్నులకు సంబంధించిన పూర్తి వివరాలు, అధారాలతోనే మాట్లాడుతున్నాం. బడ్జెట్ లెక్కలతోపాటు, సీఎఫ్ఎమ్ఎస్, కాగ్ సమాచారంతోనే మాట్లాడుతున్నాం. 2014-19తో పోలిస్తే జగన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ ఆదాయంతోపాటు అప్పులు, వనరుల లభ్యత కూడా విపరీతంగా పెరిగింది. చంద్రబాబు హయాంలో రాష్ట్ర అప్పులు రూ.2లక్షల కోట్లు ఉంటే, జగన్ రెడ్డి హయాంలో రూ.10 లక్షల కోట్లకు చేరాయి. ఈ ప్రభుత్వంలో ఆదాయం పెరిగినా, ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసినా వాస్తవంగా క్షేత్రస్థాయిలో జగన్ రెడ్డి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెట్టిన ఖర్చుకేవలం 15శాతం మాత్రమే. రూ.10 లక్షల కోట్ల సొమ్ము ఏమైందో, ఎటు పోయిందో జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే. పథకాలన్నింటినీ కుదించి నవరత్నాలని చెప్పిన జగన్ వాటిలో కొత్తగా అమలుచేసింది ఏమీలేదని బొండా స్పష్టం చేశారు.

## అమ్మఒడి పేరుతో తల్లుల్ని..పిల్లల్ని వంచించారు

అమ్మఒడి కింద ప్రతి కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే, ఒక్కొక్కరికీ రూ.15వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేస్తానన్న జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక చదివే పిల్లలు అందరూ కాదు.. ఒక్కరికే ఇస్తానని మాటమార్చారు. నాలుగేళ్లలో రూ.15వేలను రూ.13వేలకు కుదించారు. రాష్ట్రంలో 80లక్షల మంది విద్యార్థులుంటే, అమ్మఒడి 40లక్షల మందికే ఇస్తున్నారు. నాలుగేళ్లలో నాలుగు విడతలు ఇవ్వాల్సిన అమ్మఒడి సాయాన్ని మూడు విడతలే ఇచ్చి, ఒక సంవత్సరం ఎగ్గొట్టింది నిజం కాదా? ఈ విధంగా అమ్మఒడి పథకాన్ని పెద్ద మోసపురత్నంగా మార్చారు. అసరా, అమ్మఒడి, చేయూత అంటూ గతంలో అమలైన పథకాల పేర్లు మార్చి, ప్రజలకు మాయమాటలు చెప్పి, వారిని జగన్ రెడ్డి దారుణంగా వంచించారు అనడానికి బడ్జెట్ లెక్కలు, సీఎఫ్ఎమ్ఎస్, కాగ్ విభాగాల సమాచారమే నిదర్శనమని బొండా వివరించారు.

## రైతుభరోసా అనిచెప్పి రైతులనోట్లో మట్టికొట్టారు...

రైతుభరోసా పేరుతో జగన్ రెడ్డి రైతుల నోట్లో మట్టికొట్టారు. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రైతు రుణమాఫీతో పాటు అన్నదాతలకు రూ.21వేల కోట్లు అందిస్తే, జగన్ రెడ్డి నాలుగేళ్ల లో రూ.15 వేల కోట్లతో సరిపెట్టారు. దానిలోకూడా అందరు రైతులకు సాయం అందించలేదు. అధికారంలోకి వస్తే ప్రతి రైతుకి రూ.50వేల ఆర్థికసాయం చేస్తానన్న జగన్ రెడ్డి, వాస్తవంగా రూ.37వేలు మాత్రమే ఇస్తున్నాడు. ఏటా రూ.13,500ల చొప్పున ఇస్తే, దానిలో రూ.6వేలు కేంద్ర ప్రభుత్వ సొమ్ము. జగన్ ఏటా రైతుకి ఇచ్చింది కేవలం రూ.7,500లు మాత్రమేనని బొండా తెలిపారు.

## కుంటిసాకులతో 14 లక్షల పింఛన్లు తీసేశారు

గత టీడీపీ ప్రభుత్వం 54 లక్షలమందికి సామాజిక పింఛన్లు అందించింది. రూ.200లు ఉన్న పింఛన్‌ను చంద్రబాబు రూ.2 వేలకు పెంచారు. 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు రూ.3 వేల పింఛన్ ఇస్తానన్న హామీని కాపీ కొట్టిన జగన్ రెడ్డి, రూ.3 వేలకు పెంచకుండా, ఈ నాలుగేళ్లలో రూ.750 మాత్రమే పెంచి వృద్ధులు, వికలాంగులు, వితంతువుల్ని వంచించింది నిజం కాదా? కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని, ట్యాక్స్ కడుతున్నారని, సొంత ఇల్లు ఉందని, పిల్లలు ఉద్యోగం చేస్తున్నారని, నాలుగు చక్రాల వాహనం ఉందని కుంటి సాకులు చెప్పి 14లక్షల మందికి పింఛన్లు ఎగ్గొట్టింది నిజంకాదా? పత్రికా ప్రకటనల్లో 64 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్నట్టు చెబుతున్న జగన్ ప్రభుత్వం, వాస్తవంలో మాత్రం 50లక్షలమందికే ఇస్తోంది. పింఛన్ల కోసం వాలంటీర్లు, సచివాలయాల చుట్టూ తిరగలేక వృద్ధులు, వికలాంగులు నానా అవస్థలు పడుతున్నారు. చంద్రబాబు అర్హుల్ని వెతికి మరీ వారికి పింఛన్లు అందిస్తే, జగన్ రెడ్డి వెతికి వెతికి వాటిని తీసేయడంలో సఫలీకృతుడయ్యారని బొండా విమర్శించారు.

## నాలుగేళ్లలో కట్టింది 833 ఇళ్లు మాత్రమే

టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో పేదలకు 12 లక్షల ఇళ్లుకట్టిస్తే, జగన్‌రెడ్డి నాలుగేళ్లలో కట్టింది 833 ఇళ్లు మాత్రమే.

అధికారంలోకి వస్తే ఏటా 5 లక్షల చొప్పున ఐదేళ్లలో పేదల కోసం 25 లక్షల ఇళ్లు కట్టిస్తానన్న హామీని కూడా జగన్ రెడ్డి విస్మరించారు. టీడీపీ ప్రభుత్వం 2104-19 మధ్య పేదలకోసం 12లక్షల ఇళ్లు కట్టిస్తే, నాలుగేళ్లలో జగన్ రెడ్డి కట్టించింది కేవలం 833 ఇళ్లే నని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రే చెప్పారు. పేదలకు ఇళ్లు కట్టించేందుకు సెంటు పట్టాలు ఇస్తున్నామని చౌకగా భూములు కొని, అధిక ధరకు ప్రభుత్వానికి అంటగట్టి, వైసీపీ నేతలు అడ్డగోలుగా రూ.7వేలకోట్లు దోచేశారని బొండా ఆరోపించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరుతో 6 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం

టీడీపీ ప్రభుత్వం 16 లక్షల మంది పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించింది. ప్రతి సంవత్సరం కాలేజీ యాజమాన్యాలకు క్రమం తప్పకుండా డబ్బులు చెల్లించింది. దాంతో విద్యార్థులు ఇబ్బంది లేకుండా చదువుకున్నారు. జగన్ రెడ్డి వచ్చాక విద్యార్థుల సంఖ్యలో కోతపెట్టి, 6 లక్షల మందికి ఎగ్గొట్టారు. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.10,130కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు చెల్లిస్తే, జగన్‌రెడ్డి విడతలవారీగా నాలుగళ్లలో కేవలం రూ.5 నుంచి రూ.6వేల కోట్లు మాత్రమే చెల్లించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందో రాదో తెలియక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నానా ఇబ్బందులు పడుతు న్నారని బొండా అన్నారు.

## మద్యనిషేధం మాటున నాలుగేళ్లలో రూ.లక్షా 20 వేల కోట్ల మద్యం విక్రయాలు

ఇవన్నీ ఒకెత్తు అయితే మద్యనిషేధం పేరు చెప్పి, ప్రజల్ని వంచించి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నాలుగేళ్లలో లక్షా 20వేల కోట్ల రూపాయల మద్యం విక్రయాలు జరిపించారు. మద్యంపై వచ్చే అదాయాన్ని తాకట్టుపెట్టి, రూ.25వేల కోట్ల అప్పులు తెచ్చారు. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి మహిళల్ని మోసగించి, పిచ్చి మద్యం అమ్ముతూ, ఆదాయమే పరమావధిగా ప్రజల ప్రాణాలు తీస్తున్నారని బొండా ఆరోపించారు.

## చంద్రబాబు అమలుచేసిన పథకాల్ని రద్దుచేసిన జగన్ ఒడ్డి..

ఎస్సీలకు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 27పథకాలు జగన్‌రెడ్డి రద్దుచేశారు. ఎస్టీలకు సంబంధించి 29పథకాలు రద్దు చేశారు. బీసీలకు అమలుచేసిన 30 పథకాలు రద్దుచేశారు. రైతులకు సంబంధించిన 13పథకాలు రద్దుచేశారు. మహిళలకు చెందిన 10 పథకాలు రద్దుచేశారు. మొత్తంగా జగన్‌రెడ్డి హయాంలో ప్రజలకు అందాల్సిన 120పథకాలు రద్దయ్యాయి. బటన్ నొక్కుడు పేరుతో ఒకచేతికి రూ.10లు ఇస్తూ, మరోచేత్తో రూ.100లు లాక్కుంటున్నారని బొండా విమర్శించారు.

## నాలుగేళ్లలో జగన్‌రెడ్డి ప్రజలపై వేసిన భారం...

వివిధ రకాల ఛార్జీల పేరుతో 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.50వేల కోట్ల అదనపు భారం. ఆర్టీసీ ఛార్జీలు, ధరల పెంపు, పన్నుల భారంతో జగన్ రెడ్డి బాదుడే బాదుడికి తట్టుకోలేక జనం గగ్గోలు పెడుతున్నారు. వీటికి తోడు నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి ప్రజలు విలవిల్లాడుతున్నారు. జగన్ రెడ్డి హయాంలో ధర పెరగని వస్తువు ఏదైనా ఉందా? పన్నుల భారం పడని కుటుంబం ఒక్కటైనా ఉందా?

నాలుగేళ్లలో మోసపు సంక్షేమం పేరుతో ప్రజల్ని నిట్టనిలువునా ముంచేసిన కోతలరాయుడు జగన్‌రెడ్డి. అన్నిరకాలుగా పేదల్ని వంచించి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, తన ఖజానా నింపుకుంటున్నారు. జగన్‌రెడ్డి మోసపు రత్నాలతో రాష్ట్రంతో పాటు ప్రజలంతా అధ:పాతాళానికి వెళ్లిపోయారని బొండా ఉమా స్పష్టం చేశారు.

## వాహనమిత్ర ముసుగులో రూ.10వేలు ఇస్తూ, లక్షరూపాయలు లాక్కుంటున్నారు

టీడీపీ ప్రభుత్వంలో ప్రతి వర్గానికి ప్రత్యేకమైన పథకాలు అమలయ్యాయి. ఎస్సీ, ఎస్టీల్లో డ్రైవర్లుగా ఉన్న యువత వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా చంద్రబాబు కార్లు అందించారు. జగన్ రెడ్డేమో వాహనమిత్ర పేరుతో వాహనదారులకు ఏటా కేవలం రూ.10వేలు ఇస్తూ, వారినుంచి ఏటా లక్ష రూపాయలు కొట్టేస్తున్నారు. డీజిల్ ధరలతో పాటు, గ్రీన్ ట్యాక్స్,రోడ్ ట్యాక్స్,పోలీస్, ఆర్టీవో అధికారుల సాయంతో వాహనదారుల్ని దోచుకుంటున్నారు. టీడీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఆయా వర్గాల్లోని పేదలకు ఆర్థిక చేయూత అందించింది. ప్రభుత్వం నుంచి లక్షరూపాయల సబ్సిడీతో కూడిన రుణం, బ్యాంకుల నుంచి మరో రూ.లక్ష అందించి, కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కు కునేలా చేసింది. నాలుగేళ్ల పాలనలో జగన్‌రెడ్డి ఒక్క యువకుడికైనా స్వయం ఉపాధి కింద లక్ష రూపాయల రుణం ఇచ్చారా అని ప్రశ్నిస్తున్నా. పేదల ఇళ్లల్లో జరిగే పెళ్లికి ఆర్థిక ఇబ్బందులు రాకూడదని రూ.లక్ష రూపాయలు పెళ్లి కానుక పథకం కింద అందించారు చంద్రబాబు. అలానే అన్న క్యాంటీన్లు, విదేశీ విద్య, సంక్రాంతి కానుక, వంటి పథకాలు అమలుచేశారు. ఈ విధంగా టీడీపీ ప్రభుత్వం జననం నుంచి మరణం వరకు ప్రజలకోసం పలు పథకాలు అమలుచేసిందని బొండా వివరించారు.

# ఓటర్ జాబితాపై అధికారులు జాగ్రత్తగా పనిచేయాలి

- అధికారపార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి ఇబ్బందులు తెచ్చుకోవద్దు
- ఉరవకొండ టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ హెచ్చరిక

అనంతపురం (చైతన్యరథం): అనంతపురం జిల్లా ఉరవకొండలో అక్రమంగా ఓట్లను తొలగించిన వ్యవహారంలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్.. ప్రారంభం మాత్రమేనని టీడీపీ నేత పయ్యావుల కేశవ్ అన్నారు. ముప్పుందు మరింత మందిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుటుందని తెలిపారు. ఈ మేరకు ఉరవకొండలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల అక్రమ తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్న పయ్యావుల.. నిశిత పరిశీలన చేయాలని ఆదేశించిందని చెప్పారు. ఊరిలో లేరన్న కారణంతో ఓట్లు తొలగించడం సరికాదని.. సీఎం జగన్ గత 30 ఏళ్లుగా పులివెందులలో లేకపోయినా అక్కడ ఓటు ఎలా ఉందని ఆయన ప్రశ్నించారు. ఓటరుకు ఎన్నికల కమిషన్ చాలా ప్రాధాన్యత ఇస్తోందని.. ఎన్నికల సంఘం గతంలో ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఒక వ్యక్తి ఐదు ఓట్లకు మాత్రమే అభ్యర్థన ఇవ్వగలరని అన్నారు. ఓట్ల తొలగింపుపై తమ పోరాటం ఫలించిందని.. వైసీపీ నేతలు చెప్పినట్లు చేసిన అధికారులు సస్పెండ్ అయ్యారని చెప్పారు. అత్యుత్సాహం చూపిన 8 మంది బీఎల్‌ఓలు సస్పెండ్ అయ్యారని.. కిందిస్థాయిలో తప్పు చేస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక నుంచైనా అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని.. అధికారపార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి ఇబ్బందులు తెచ్చుకోవద్దని కేశవ్ సూచించారు. టీడీపీ ఓట్ల తొలగింపుపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ప్రతి ఓటును పరిశీలిస్తేనే వాస్తవాస్తవాలు తెలుస్తాయన్న పయ్యావుల.. ఓటును తొలగించే ముందు ముగ్గురు సభ్యుల కమిటీ పరిశీలన ఉండాలన్నారు. అభ్యంతరం తెలుపుతున్న వ్యక్తిని కూడా తీసుకెళ్లి పరిశీలించాలని కోరారు. పర్సనల్ నోటిఫికేషన్ ద్వారా తెలిపి వివరణ తీసుకుని సంతృప్తి చెందితేనే అప్పుడు తొలగించాలని పేర్కొన్నారు.



# ఏపీలో అన్నదాతల ఆత్మహత్యల మృత్యు ఘోష!

ప్రతి పక్షంలో వున్నప్పుడు జగన్మోహన్ రెడ్డి రైతు సమస్యలుపై పెద్ద ఎత్తున గగ్గోలు పెట్టి, అధికారంలోకి వచ్చి తన వంతుగా రైతాంగానికి తాను చేసిన మేలు ఏమిటో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మాది రైతు ప్రభుత్వం అని స్తోత్కర్షకాలు వినిపించడం తప్ప నిజంగా రైతులకు చేసింది ఏమిటి? రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతామని రైతులను బులిపించి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వంలో అప్పుల భారం అన్నదాతలకు మరణ శాసనం రాస్తుంది. 19-8-23 న కర్నూలు జిల్లాలో ఒకే రోజు నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం అంటే జగన్ ప్రభుత్వంలో రైతులు ఎంత దుర్భర పరిస్తితి ఎదుర్కొంటున్నారో అర్థం అవుతుంది. ఎన్నో అష్టకష్టాలు పడి అరుగాలం శ్రమించి సాగుచేసినా వ్యవసాయం గిట్టు బాటు కావడంలేదని అప్పులే మిగులుతున్నా యని, అప్పులు తీర్చే మార్గం లేదని రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. సాగుకు పెట్టుబడి విపరీతంగా పెరిగింది. పండించిన పంటలకు గిట్టు బాటు ధర కాదు, మద్దతు ధర కూడా దక్కడం లేదు. పకృతి వైపరీత్యాలతో, ప్రభుత్వ తిరోగమన, అసంబద్ధ విధానాలతో తీవ్రంగా నష్ట పోతున్న రైతులను పట్టించుకొనే పరిస్తితి లేదు. పంటలకు మద్దతు ధర,దళారీ వ్యవస్థ రద్దు,పంటల బీమా పథకాలు అమలు కావడం లేదు. రైతులు, చీడ, పీడలు, తెగుళ్ళు బారిన పడినా, తుఫానులు వణికించి నా, అకాల వర్షాలు,వరదలకు పంటలు నీట మునిగినా రైతుల కడగండ్లను ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వం తూతూ. మంత్ర చర్యలతో సరి పుచ్చడంతో కర్షకుల బతుకులకు చితి పెర్చే దురవస్థ దాపురించి ంది. అంకెలగారడీలతో, అబద్ధాలతో రైతులను దారుణ ంగా దగా చేస్తున్నారు. వ్యవసాయ పురోభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోకుండా నిస్సిగ్గుగా రైతులను వంచిస్తున్నారు. జగన్ అమలు చేస్తున్న పథ కాలు రైతులను మభ్యపెట్టడానికే తప్ప వారిని ఆదుకొ నేవి కావు. అరకొరగా రైతు భరోసా ఇచ్చి సమస్త రైతు సమస్యలు పరిష్కరించినట్లు తప్పుదారి పట్టిస్తున్నారు. ఏదో ఒక పేరుతొ రైతుల చేతిలో ఎంతో కొంత పెట్టగా నే వాటితో రైతులకు ఒరిగింది ఏమి లేదు.దానితో రైతుల జీవితాలు బాగుపడినట్లు పెద్ద ఎత్తున పత్రికల్లో ప్రకటనలు ఇస్తూ రైతులను మోసం చేస్తున్నారు.

అధిక సంఖ్యలో రైతులు,వ్యవసాయ కూలీలు ఆత్మహత్యలకు పాల్పడిన రాష్ట్రాల జాబితాలో ఆంధ్ర ప్రదేశ్ దేశంలో మూడో స్థానంలోఉండగా,కౌలు రైతుల ఆత్మహతులల్లో రెండవ స్థానంలో నిలవడం జగన్ ప్రభుత్వ రైతాంగ విధానాలే కారణం. గతఏడాది దెశ వ్యాప్తంగా 10,677 మంది రైతులు,వ్యవసాయ కూలీ లు ఆత్మహత్యలు చేసుకొన్నారు. వారిలో 889 మంది అంటే (8.32)శాతం ఆంధ్రప్రదేశ్ రైతులే. 2019తో పోలిస్తే ఏపీ ఆత్మహత్యల శాతం 9.శాతం పెరిగింది. తెలంగాణలో 471 మంది రైతులు ఆత్మహత్యలు చేసు కొన్నారు అక్కడ 5 శాతంగా నమోదు అయింది. రైతు కుటుంబాలపై అప్పులున్న రాష్ట్రాల్లో ఏపీకి ప్రథమ స్థానం.93.2శాతం రైతు కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయాయి. రాష్ట్రంలో ఒక్కో రైతు కుటుంబంపై సగటున 2,45,554 అప్పు ఉన్నట్లు జాతీయ గణాంక కార్యాలయం సర్వేలో తేలింది. దేశంలో సగటున 69.6 శాతం రైతు కుటుంబాలకు సంస్థాగత రుణాలు అందుతుండగా.ఈ రుణాలు ఏపీలో 49.6శాతం మందికే అందాయి. ఏపీలో వ్యవ సాయ వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తీసుకున్న వారు 31.1శాతం ఉండగా,సాధారణ వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్న వారు 15.4 శాతం మంది ఉన్నారు. దేశవ్యాప్తంగా రైతుల అప్పు సగటున రూ.74,121గా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా రైతుల అప్పు సగటున రూ.2,45,554గా ఉంది. తెలంగాణలో రైతు కుటుంబాల అప్పు సగటున రూ.1,52,113గా ఉంది. ఇక్కడ 91.7శాతం రైతు కుటుంబాలపై అప్పుల భారం ఉంది. రాష్ట్రంలో ఎటు చూసినా రైతు లోకంలో నిరాశ, నిస్పృహలు అలుముకొని కడగండ్ల సేద్యం కర్షకుల బతుకులకు చితి పేరుస్తుంది. రైతులను ఆదుకోవడం మాటల్లో తప్ప, చేతల్లో ఎక్కడా కనపడదు.ఒకప్పుడు పత్తి, మిరప వంటి వాణిజ్య పంటలు వేసే రైతులు మాత్రమే ఆత్మహత్యలు చేసుకొనే వారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న మెట్ట ప్రాంతాల్లో రైతులు బలవ న్మరణాలకు పాల్పడేవారు. కానీ కాలక్రమంలో ఆ సమస్య అన్ని ప్రాంతాల్లో అన్ని పంటలు పండించే రైతులు చావు కేక పెడుతున్నారు. రైతుల బలవన్మరణా లతో ఆంధ్రప్రదేశ్ బావురుమంటోంది. రాష్ట్ర ప్రభుత్వా నికి ఎన్నికల్లో గెలుపు ప్రణాళికలే తప్ప రైతును ఆదుకొ నే ప్రణాళికలు తెలియవు. రైతు బాధలు పట్టించుకోనే నాధుడు లేక క్షేత్ర స్థాయిలో పరిస్థితి మారక,బాధలు తీరక అభాగ్య రైతులెందరోచావే శరణ్యం అంటున్నా రు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా వుంది.

రాష్ట్రంలో వరుస ఘటనలు జరుగుతున్నా పెట్టుబడి సాయం చేస్తున్నాం. ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాం అంటూ ప్రగల్భాలు పలకడం తప్ప. నిండు ప్రాణాలు తీసుకుంటున్న రైతుల దుస్థితిని, రోడ్డున పడుతున్న వారి కుటుంబాల జీవన స్థితిగతుల గురించి ప్రభుత్వం మచ్చుకైనా స్పందించడం లేదు. వ్యవసాయ రంగానికి, రైతు కుటుంబాలకు ఊతమిచ్చే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో దిక్కు తోచక రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పల్నాడు, రాయలసీమ ప్రాంతాల్లో ఒకేరోజు నలుగురు అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి దర్పణం పడుతోంది. రైతుభరోసా కింద ప్రభుత్వం ఇస్తున్న సాయం కంటి తుడుపే అవుతోంది. రాష్ట్రంలోని సాగుదారుల్లో 82 శాతం సన్న, చిన్నకారు రైతులున్నారని ప్రభుత్వమే ప్రకటించింది. అందులో వాస్తవ సాగుదారులైన కౌలు రైతులే 70శాతం ఉన్నారన్నది వాస్తవం. వీరికి ప్రభుత్వం నుంచి ఆశించినంతగా సాయం అందడం లేదు. కనీసం రాయితీలు వర్తిస్తాయన్న భరోసా కూడా లేదు. అరకొరగా పంట రుణాలు, నామమాత్రంగా ఇన్‌పుట్ సబ్సిడీలు ఇస్తున్నా పంట సాగుదారు హక్కు పత్రం(సీసీఆర్సీ), ఈ-క్రాప్ లేకపోతే కౌలురైతులకు ప్రభుత్వ లబ్ధి అందకుండా పోతోంది. విపత్తులు వచ్చినా, పంట ఉత్పత్తులకు మద్దతు ధర లేకపోయినా ఆర్థిక సమస్యలతో కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రైతు ఆత్మహత్యలకు కారణాలివేనని, కేవలం ఆర్థిక సమస్యతో పాటు అనేక ఇతర కారణాలున్నాయని రైతు సంఘాల సర్వేలు పేర్కొంటున్నాయి. వర్షాభావ ప్రాంతాల్లో బోరు బావుల వైఫల్యం, పత్తి, మిర్చి, వరి వంటి పంటలకు పెట్టుబడులు పెరగడం, ఏటా అన్ని పంటలకూ గిట్టుబాటు ధర ఉండక పోవడం, కౌలుదారులందరికీ గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు అందకపోవడం, రూ.లక్షపైన రుణాలకు పావలా వడ్డీ వర్తించకపోవడం, సహకార సంఘాల్లో రీషెడ్యూల్ తప్ప కొత్త రుణాలివ్వకపోవడం, కౌలురైతులు అధిక వడ్డీలకు అప్పులు చేసి, పంటలకు పెట్టుబడి పెట్టడం, కరువు, ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు, పురుగుల తాకిడి, బిడ్డల చదువులు, పెళ్లిళ్లకు చేసిన అప్పులు చేయాల్సి రావడం,అప్పులు ఇచ్చిన వారి ఒత్తిళ్లు,వేధింపులు వంటి సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

నివారణ చర్యలు శూన్యం. అన్నదాతల ఆత్మహత్యలను అరికట్టడానికి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు జగన్ ప్రభుత్వం పలు సూచనలు చేసింది. రైతు ఆత్మహత్యల కేసుల పరిష్కారం, బాధిత కుటుంబాలకు సాయం కోసం కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్ హోదా కలిగిన ఉద్యోగిని ఇన్‌చార్జిగా నియమించడం, హెల్ప్‌లైన్ చురుగ్గా నిర్వహించడం, వడ్డీ వ్యాపారులకు కౌన్సెలింగ్ ద్వారా రైతు కుటుంబాలపై ఒత్తిడి తగ్గించడం,కానీ ఆ చూచనలు అమలు కావడం లేదు. బాధిత కుటుంబసభ్యులకు జీవనోపాధి చూపడం.కానీ బాధిత కుటుంబాలను కలెక్టర్లు పరామర్శిస్తున్న దాఖలాల్లేవు. పెట్టుబడి సాయం ఇస్తున్నాం అని రైతులను పట్టించుకోవడం మానేశారు కానీ ఆ సాయం ఏ మూలకూ చాలని పరిస్థితి. రైతుల్ని ఆదుకునేందుకు గత ప్రభుత్వం రాయితీపై విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు, ఉద్యాన రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, ఉచితంగా సూక్ష్మపోషకాలు మిర్చి, మామిడి వంటి పంటలకు ఇవ్వడంతో పాటు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం చేసింది.జగన్ ప్రభుత్వం వ్యక్తిగత పనిముట్లు, డ్రిప్ ఇరిగేషన్‌ను విస్మరించింది. కేంద్ర ప్రయోజిత పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వక పోవడంతో సన్న చిన్నకారు రైతులకు రాయితీలు అందకుండా పోతు న్నాయి. ఎకరా వరికిరూ.60వేలు, పత్తికి రూ.80వేలు, మిర్చికి రూ.లక్షపైగా పెట్టుబడులు అవుతున్నాయి. రైతును ఆదుకునేందుకు వైఎస్సార్ రైతుభరోసా-పీఎంకిసాన్ ఇస్తున్నట్లు జగన్ సర్కారు చెబుతున్నా, రాష్ట్రంలో 64 లక్షల మంది భూమి ఉన్న రైతులు, 16లక్షల కౌలు రైతులు ఉండగా, సగటున 46 లక్షల మంది రైతులకు, లక్షన్నర మంది కౌలురైతులకే పెట్టు బడి సాయం అందిస్తోంది. మిగిలిన వారంతా సాగు ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తోంది. ప్రకృతి విపత్తు లతో పంటలు సరిగా పండకపోతే నష్టాల పాలై ఆత్మ హత్య చేసుకోవడం మినహా రైతులకు మరో మార్గం ఉండటం లేదు.నకిలీ విత్తనాలను లక్షల రూపాయ లకు విక్రయించే విత్తన వ్యాపారుల పై నియంత్రణ లేదు. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న జగన్ పాలనలో వాటిని అమ్ముకొని రైతులను నిలువునా మోసం చేసిన కంపెనీలపై ఇంతవరకు ఒక్క చర్య కూడా లేదు.నకిలి కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాలయాలు, వలంటీర్లు, రైతు భరోసా కేంద్రాలు, పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏం చేస్తున్నాయో తెలీదు. నకిలీ విత్తనాలు,మందులు అన్నదాతల పాలిట శరాఘాతంగా మారాయి.

ఆత్మహత్యలు చేసుకొన్న రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పంపిణీ కోసం వైసిపి ప్రభుత్వం మొదటి ఏడాది రూ.100కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించింది. కానీ 2020-21లో దీనికోసం ప్రత్యేకంగా నిధులే కేటాయించలేదు. 2021-22, 2022-23లో మాత్రం కేవలం రూ.20 కోట్లు చొప్పున కేటాయించింది. అంటే ఒక్కో కుటుంబానికి రూ.7లక్షలు చొప్పున ఇస్తే ఏడాదికి 286 మంది ఆత్మహత్య చేసుకుంటారని ప్రభుత్వం అంచనా వేసింది.2014-19మధ్య టీడీపీ ప్రభుత్వ రుణసహాయ పథకాల ఫలితంగా రైతు మరణాల సగటు 79కి తగ్గింది.2014-19 మధ్య 454 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు జగన్ ప్రభుత్వమే 2019లో అసెంబ్లీ వేదికగా వెల్లడించింది. కానీ నాలుగున్నరేళ్లుగా ఎంతమంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారో జగన్ ప్రభుత్వం వెల్లడించడం లేదు. కనీసం ఎంతమందికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారో కూడా చెప్పలేని పరిస్థితి.కానీ రాష్ట్రంలో గడిచిన నాలుగున్నరేళ్లలో వేల మంది రైతులు, కౌలురైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని రైతు స్వరాజ్య వేదిక వంటి స్వచ్ఛంద సంస్థల సర్వేలు తేల్చి చెబుతున్నాయి.నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో(ఎన్సీఆర్బీ) నివేదిక ప్రకారం రైతుల ఆత్మహత్యల్లో గతేడాది ఏపీ దేశంలోనే మూడోస్థానంలో ఉంది.ఏది ఏమైనా రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతామని రైతులను బులిపించి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వంలో అప్పుల భారం అన్నదాతలకు మరణ శాసనం రాస్తుంది.

# యువగళం పాదాయాత్రలో వైసీపీ కవ్వింపు చర్యలు

**గన్నవరంలో తిరగబడ్డ టీడీపీ కార్యకర్తలు... పారిపోయిన వైసీపీ శ్రేణులు - టీడీపీ నేతల ఫిర్యాదు... కావాలనే గొడవలు సృష్టిస్తున్నారని మండిపాటు**



గన్నవరం (చైతన్యరథం): కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గ పరిధిలోని బాపులపాడు మండలం రంగన్నగూడెం యువగళం పాదయాత్రలో వైసీపీ కార్యకర్తలు కవ్వింపు చర్యలకు దిగారు. కొడాలి నాని, వల్లభనేని వంశీ ఫొటోలతో బ్యానర్లు ఏర్పాటు చేయడంతో పాటు... బ్యానర్ వద్ద నిలబడి యాత్రలో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలను వైసీపీ శ్రేణులు కవ్వించి దాడికి పాల్పడ్డారు. తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున తిరగబడటంతో వైసీపీ శ్రేణులు అక్కడి నుంచి పరారయ్యారు. వైసీపీ బ్యానర్ కట్టిన ప్రదేశం వద్దే నారా లోకేష్ చాలా సేపు నిలబడి చట్టాన్ని పరిరక్షించే తీరు ఇదేనా అంటూ పోలీసులను ప్రశ్నించారు. మాజీ మంత్రులు దేవినేని ఉమ, కొల్లు రవీంద్ర పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. తమ కార్యక్రమంలోకి వైసీపీ శ్రేణులు చొరబడుతుంటే చోద్యం చూస్తున్నారా అంటూ పోలీసులను నిలదీశారు. అనంతరం రంగన్నగూడెం గ్రామస్థులు పెద్దఎత్తున తరలివచ్చి లోకేష్‌కు ఘనస్వాగతం పలుకుతూ ఆయనను ముందుకు తీసుకెళ్లారు.

## పోలీస్ స్టేషన్‌లో సైతం ఆగని వైసీపీ కవ్వింపు చర్యలు

వైసీపీ దాడిపై ఫిర్యాదు చేసేందుకు టీడీపీ నేతలు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ, యార్లగడ్డ వెంకట్రావుతో పాటు ఇతర నేతలు వీరపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అదే సమయంలో అక్కడకు స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ తన అనుచరులతో వచ్చే ప్రయత్నం చేశారు. వంశీ అనుచరులు ఫిర్యాదు ఇస్తున్న టీడీపీ నేతలపై మరోసారి కవ్వింపు చర్యలకు దిగారు. అయినా పోలీసులు వైసీపీ శ్రేణుల్ని నిలువరించే ప్రయత్నం చేయలేదు. దీంతో పోలీస్ స్టేషన్ వద్దే బహాబాహీకి దిగడంతో దాబా అవరణలో ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు కుర్చీలు విసురుకున్నాయి. అదనపు బలగాలను వీరవల్లి పోలీస్



స్టేషన్ నుంచి రప్పించి ఉద్రిక్తతను అదుపు చేశారు. శాంతి యుతంగా పాదయాత్ర నడుస్తున్న సమయంలో కావాలనే గొడవలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యేలు కొడాలినాని, వంశీలు హింసను ప్రేరేపించేలా దాడికి ఉసిగొల్పారని టీడీపీ నేతలు మండిపడ్డారు. అంతకు ముందు తెలుగుదేశం నేతలపై ఫిర్యాదు చేసేందుకు వీరవల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఎమ్మెల్యే వంశీ., తన అనుచరులను అక్కడే ఉంచి తెలుగుదేశం శ్రేణులు వచ్చే సమయానికి అక్కడి నుంచి వెళ్లిపోయారు. తెలుగుదేశం నేతలు ఫిర్యాదు చేసి వెళ్లిపోయాక ఎమ్మెల్యే వంశీ మళ్లీ పోలీసు స్టేషన్‌కు వచ్చారు.

# ఎన్నికలు వస్తున్నాయనే ఉత్తుత్తి శంకుస్థాపనలు

**నాలుగేళ్లుగా గిరిజనులకు చేసిన ద్రోహానికి జగన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి - చంద్రబాబు హయాంలో పనులు ప్రారంభమైన గిరిజన విశ్వవిద్యాలయానికి మరలా శంకుస్థాపనా?**

**- ఆంధ్రా గో బ్యాక్ అన్న కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కలిసి కార్యక్రమమా?**

**- మండిపడ్డ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి**

అమరావతి (చైతన్యరథం): ఒకసారి శంకుస్థాపన చేసిన సంస్థలకు మళ్లీ, మళ్లీ శంకుస్థాపన చేయడం జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. విజయనగరం జిల్లా, ఎస్ కోట నియోజకవర్గం అప్పన్నదొరపాలెంలో గతంలోనే గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు జరగాల్సిన కార్యక్రమం మొత్తం పూర్తయి, నిర్మాణపనులు ప్రారంభమైన సంస్థకు శుక్రవారం మరోసారి శంకు స్థాపన పేరుతో కొబ్బరికాయ కొట్టడా నికి ముఖ్య మంత్రి సిద్ధమయ్యారని ఎద్దేవా చేశారు. మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులపై అభిమానంతో, గిరిజన యువత ఉన్నత విద్య అభ్యసించాలన్న సదుద్దేశంతో గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు వారి కోసం ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని సంకల్పించారన్నారు. దానికోసం 530 ఎకరాలు కేటాయించి, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నిర్మాణాన్ని కూడా ప్రారంభిం చారు. విశ్వవిద్యాలయం నిర్మాణానికి భూములు ఇచ్చిన గిరిపుత్రులకు మరలా భూమి ఇవ్వడంతో పాటు ఇంటిస్థలాలను ఆనాడే టీడీపీ ప్రభుత్వం కేటాయించిందన్నారు.

### జగన్ రెడ్డి గిరిజన యువతను ఉద్ధరిస్తారా?

టీడీపీ ప్రభుత్వంలో ఇంత పని జరిగితే, అదేదీ ప్రజలకు తెలియదన్నట్టు దుర్మార్గపు ముఖ్యమంత్రి గిరిజన విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన అని కట్టుకథలు చెబుతు న్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ గిరిజనుల్ని పట్టించుకోని జగన్ రెడ్డి, వారిపై ఇప్పుడు కపట ప్రేమ చూపుతు న్నారు. అందుకు కారణం ఎన్నికలు దగ్గరపడటమే. ముఖ్యమంత్రి అయినప్పటి నుంచీ గిరిజన విశ్వవిద్యాల యం నిర్మాణ పనులు ఎలా జరుగుతున్నా యని జగన్ రెడ్డి పట్టించుకున్నది లేదు. గిరిజన విశ్వవిద్యాలయంతో పాటు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చిన జగన్ రెడ్డి, వైస్ ఛాన్సలర్లు సహా అన్ని పదవుల్ని తన పార్టీ, తన వర్గం వారితో నింపేశారు. గిరిజన గురుకులాలు, బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల పథకాన్ని పూర్తిగా నాశనం చేసి, గిరిజన విద్యార్థులకు విద్యను దూరం చేసిన జగన్ రెడ్డి తగుదునమ్మా అని గిరిజన విశ్వ విద్యాలయానికి శంకుస్థాపన చేయడానికి సిద్ధమయ్యారు. గతంలో విజయనగరం జిల్లాలో ఏర్పాటు చేసిన గిరిజన విశ్వవిద్యాలయాన్ని అక్కడ కాదని, పార్వతీపురం మన్యం జిల్లాలో పెడతా మన్నారు. ఇప్పుడు మరలా విజయనగరం జిల్లాలోనే ఏర్పాటు చేస్తా మంటున్నారు. ఇలా ఒక ఆలోచన, దూరదృష్టి లేకుండా ఇష్టమొచ్చినట్టు ప్రవర్తించిన జగన్ రెడ్డి, నాలుగేళ్లుగా గిరిజనుల్ని పట్టించుకో కుండా, ఇప్పుడు వారిని ఉద్ధరిస్తున్నట్టు అబద్ధాలు చెబుతున్నారని సంధ్యారాణి దుయ్యబట్టారు.

### గోబ్యాక్ ఆంధ్రా అన్న కేంద్రమంత్రితో గిరిజన విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేయిస్తారా?

గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ద్వేషించిన కేంద్రమంత్రి తప్ప జగన్ రెడ్డికి ఎవరూ దొరకలేదా అని సంధ్యారాణి ప్రశ్నించారు. గతంలో గోబ్యాక్ ఆంధ్రా, గో బ్యాక్ ఏపీ అని బహిరంగంగా నినదించిన కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతులు మీదుగా గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేయించడాన్ని గిరిజన ఆడబిడ్డగా తీవ్రంగా వ్యతిరేకి స్తున్నా. ఇలాంటి పనులు చేయడానికి ముఖ్యమంత్రికి సిగ్గుగా లేదా? ఒడిశా సరిహద్దు గ్రామాల (కొటియా గ్రామాలు) వివాదం సుప్రీంకోర్టులో ఉంటే, దానిపై మాట్లాడకూడదని తెలిసికూడా కేంద్ర మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ ఇష్టమొచ్చినట్టు ప్రవర్తించారు. సాలూరు నియోజకవర్గంలో పనిచేసే ఏపీ పోలీస్, ఆరోగ్యశాఖ అధికారుల్ని ఉద్దేశించి కేంద్రమంత్రి గోబ్యాక్ అనడం సరైందేనా? కేంద్రమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి కేవలం ఒక రాష్ట్రానికి వత్తాసుగా మాట్లాడటాన్ని తాము తప్పుపట్టి, ఆయన క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తే, ముఖ్య మంత్రిగా ఉన్న జగన్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించకుండా వారికే కొమ్ముకాశారు. కేవలం ఒడిశా సరిహద్దు గ్రామాల పరిధిలో భూగర్భంలో నిక్షిప్తమై ఉన్న విలువైన ఖనిజ సంపదను కాజేయాలన్న దుర్బుద్ధితోనే కేంద్రమంత్రి ఆనాడు అలా మాట్లాడారు. నిజంగా జగన్ రెడ్డికి గిరిజ నులపై ప్రేమాభిమానాలుంటే ముందు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో రాష్ట్రప్రజ లకు క్షమాపణలు చెప్పించాలి. అన్నీ తెలిసి కూడా ముఖ్యమంత్రి అదే వ్యక్తితో రేపు గిరిజన విశ్వవిద్యాల యానికి శంకుస్థాపన చేయించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని సంధ్యారాణి ప్రశ్నించారు.



### ఆగ్రహానికి భయపడే నాలుగు కిలోమీటర్ల దూరానికి హెలికాప్టర్లో జగన్ రెడ్డి

నాలుగేళ్లశంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు తప్ప జగన్ రెడ్డి చేసిందేమీ లేదు. గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారని తాము గిరిపుత్రుల పక్షాన ప్రశ్నించినప్పుడల్లా జగన్ రెడ్డి ఏవో కుంటి సాకులు చెబుతూ తప్పించుకున్నారు. గతంలోనే ప్రారంభమైన గిరిజన విశ్వవిద్యాలయ పనులకు మరలా శంకుస్థాపన చేయిం చడం కేవలం జగన్ రెడ్డి ఎన్నికల జిమ్మిక్కు మాత్రమే. గతంలో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఎంపిక చేసిన ప్రదేశాన్ని కాదని మరలా కొత్తగా మరోప్రదేశంలో శంకుస్థాపన చేయడానికి సిద్ధమయ్యారు. గతంలో పనులుకూడా ప్రారంభమైతే వాటన్నింటినీ గాలికి వదిలేసి, తనకు నచ్చిన ప్రాంతం లో జగన్ రెడ్డి విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేస్తు న్నారు. నిలబడి కొబ్బరికాయ కొట్టలేని, హెలికాప్టర్లో తప్ప నేలపై తిరగని జగన్ రెడ్డి ఎన్నాళ్లిలా కలబొల్లి నాటకాలు ఆడతారు? నాలుగేళ్లుగా తమకు చేసిన అన్యాయం, ద్రోహంపై ఎక్కడ గిరిపుత్రులు నిలదీస్తారో నన్న భయంతోనే ముఖ్యమంత్రి రేపు జరగబోయే శంకుస్థాపన కార్యక్రమం, తరువాత జరిగే బహిరంగ సభకు చేరుకోవడానికి నాలుగు కిలోమీటర్ల దూరానికి కూడా హెలీకాప్టర్ని నమ్ముకున్నారు. నేలపై తిరిగితే ఎక్కడ తనను ఛీకొడతారోనన్న భయం ముఖ్యమంత్రి లో ఉంది. మూడు, నాలుగు కిలోమీటర్ల దూరానికి కూడా హెలీకాప్టర్లో ప్రయాణించే ముఖ్యమంత్రిని ఇప్పుడే చూస్తున్నాం. పేదల పక్షపాతినని అబద్ధాలు చెప్పడం తప్ప, పేదల కోసం వారితో కలిసే నడిచే ధైర్యం ఈ ముఖ్యమంత్రికి లేదు. నిజంగా గిరిజన విశ్వవిద్యాలయం కట్టాలనే ఆలోచన జగన్ రెడ్డికి ఉంటే, గతంలో పనులు ప్రారంభమైన ప్రదేశం లోనే నిర్మాణాన్ని కొనసాగించే వారు. గిరిజనులకు న్యాయం చేసేవాడు అయితే, వారి భూముల్ని, అటవీ, విలువైన ఖనిజ సంపదను తనపార్టీ వాళ్లతో కలిసి లూటీ చేసే వారు కాదు. 18 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉండి, ఇప్పుడు ఉపముఖ్యమంత్రిగా ఉండి గిరిజనులకు ఆవగింజంత సాయం చేయని పీడిక రాజన్న దొర.. గిరిజన ద్రోహి అయిన జగన్ రెడ్డికి వత్తాసు పలకడం సిగ్గుచేటు. సొంత గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయించుకోలేని రాజన్న దొర గిరిజనులకు తాను. తన ప్రభుత్వం మంచి చేస్తాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సంధ్యారాణి విమర్శించారు.

### గిరిజనులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

దివంగత ఎన్టీఆర్, తరువాత చంద్రబాబు గిరిజనుల ప్రాథమిక విద్యకోసం ఏర్పాటు చేసిన పాఠశాలల్ని జగన్ రెడ్డి తొలగించారు. నాడు-నేడు పేరుతో కోట్లాది రూపాయలు మింగేసిన జగన్ రెడ్డి గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలలకు ప్రహరీలు కూడా నిర్మించలేక పోయారు. చంద్రబాబు గిరిజనుల సంక్షేమానికి అమలు చేసిన అనేక పథకాల్ని జగన్ రెడ్డి రద్దు చేశారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రతి గిరిజన కుటుంబానికి నెలకు 100 రూపాయల విద్యుత్ బిల్లు వస్తే, జగన్ రెడ్డి వచ్చాక అది రూ.500కు పెరిగింది. చంద్రబాబు అమలుచేసిన వైద్యసేవల్ని గిరిజనులకు దూరం చేశారు. చంద్రబాబు ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేస్తే, ఈ ముఖ్యమంత్రి వాటిని రద్దుచేశారు. ఇలా అధికారంలోకి వచ్చినప్పటినుంచీ గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిన జగన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని గిరిజన విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేస్తున్నారు? అలానే జగన్ రెడ్డి నాలుగేళ్లలో గిరిజనులకు చేసిన ద్రోహానికి గాను, వారికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి. గిరిజన విద్యను సక్రమంగా అమలు చేసే ఆలోచన జగన్ రెడ్డికి ఉంటే, గిరిజన ప్రాంతాల్లో గతంలో తొలగించిన పాఠశాలల్ని పునరుద్ధరించాలి. గిరిజనులకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకు రావాలి. విచ్చలవిడిగా ప్రజలసొమ్ము కొల్లగొట్టి, గాల్లో తిరిగే ముఖ్యమంత్రికి ప్రజల బాధలేం తెలుస్తాయి? ప్రజలతో ముఖాముఖి మాట్లాడే ధైర్యం, దమ్ము జగన్ రెడ్డికి లేదు. ప్రజా నాయకులు అంటే చంద్రబాబు, లోకేశ్ లే. నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, నిజమైన నాయకులు అనిపించుకుంటున్నారు. పరదాల మాటున దాగి, పోలీసుల సాయంతో దాక్కొని తిరిగే వ్యక్తికి ముఖ్యమంత్రి పదవి అవసరమా? గిరిజన విశవిద్యాలయం శంకుస్థాపన అని, మరోటని గిరిజనుల్ని ఇంకా మభ్యపెట్టాలని చూస్తే జగన్ రెడ్డికి బుద్ధిచెప్పడానికి గిరిపుత్రులు సిద్ధంగా ఉన్నారని సంధ్యారాణి తేల్చి చెప్పారు.

## జగనన్న భూరక్షా కాదు..జగనన్న భూ భక్షకులుగా మారిపోయారు

**- మాజీ మంత్రి సోమిరెడ్డి మండిపాటు**



సర్వేపల్లి (చైతన్యరథం): జగనన్న భూరక్షణ కాదు... జగనన్న భూ భక్షకులుగా మారిపోయిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పొదలకూరు మండలం, పార్లపల్లి గ్రామంలో రచ్చబండ, మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి గ్రామంలో విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు భరోసా కరపత్రాలను పంపిణీ చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అన్నిరంగాలను నిర్వీర్యం చేశారన్నారని సోమిరెడ్డి మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలు, కూరగాయలు, డీజిల్, పెట్రోల్, ఆర్టీసీ బస్ చార్జీలు, విద్యుత చార్జీలు, మద్యం ధరలు పెంచి అన్ని వర్గాలకు అన్యాయం చేశారన్నారు. సామాన్యులు పెంచిన ధరలతో జీవనం దుర్భరంగా మారిందన్నారు. రాష్ట్రాన్ని రౌడీ రాజ్యంగా, పోలీసు రాజ్యంగా మార్చారని విమర్శించారు. ఉన్న పరిశ్రమల యజమానులను బెదిరించి ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేస్తున్నారన్నారు. ఇక్కడ పరిశ్రమలు రావాలంటేనే వైసీపీ నాయకులు భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. దీంతో నిరుద్యోగులు ఉద్యోగాలు లేకుండా ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. రాజధాని లేకుండా చేశారన్నారు. పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు భవిష్యత్తుకు గ్యారంటీ పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ 1.22 లక్షలు సాయం అందేలా చంద్రబాబు నాయుడు పథకాలను తీర్చిదిద్దారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు కలగకూడదు : బెందాళం అశోక్ కుమార్



ఇచ్ఛాపురం (చైతన్యరథం): వసతి గృహాల్లోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకు ండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ కోరారు. రామయ్యపుట్టుగలోని క్యాంప్ కార్యాలయంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వసతి గృహాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది వసతి గృహాల్లో విద్యార్థుల చేరికలు సక్రమంగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాపై అప్రమత్తంగా ఉండాలి

**శ్రేణులకు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు సూచన**

చిత్తూరు (చైతన్యరథం): ఓటర్ జాబితాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఓటర్ల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే అధికారులు నివేదిక ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ దొరబాబు వ్యాఖ్యానించారు. గురువారం చిత్తూరు లోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను అడ్డుపెట్టుకుని టీడీపీ కార్యకర్తల ఓట్లు తొలగింపు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ విషయంలో కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలని, ఓటర్ జాబితాలో మార్పులు - చేర్పులపై క్షుణ్ణంగా పరిశీ లించాలన్నారు. అక్రమ ఓట్ల తొలగింపు అంతాన్ని గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు వెంటనే విషయాన్ని తెలియజేయాలని, వారు చర్యలు తీసుకోని పక్షంలో పార్టీ అదిష్టానం దృష్టికి తీసుకురావాలని కోరారు. చిత్తూరు నియోజకవర్గంలో గృహ సారధులు ప్రతి 60 ఇండ్లకు ఒక మహిళ, ఒక పురుషుడు నియమించాలన్నారు. పార్టీ పటిష్టతకు చిత్తశుద్ధితో పనిచేసే వారికి రాబోయే కాలంలో పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు పరసారత్నం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిసురేంద్ర కుమార్, చిత్తూరు నగర పార్టీ అధ్యక్షురాలు కటారి హేమలత, చిత్తూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శశికార్‌బాబు, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేసిన వారిని శిక్షించాల్సిన పోలీసులే..

# తప్పుడు కేసులు నమోదు చేస్తారా?

- ఇదెక్కడి న్యాయమన్న వర్ల -



అమరావతి (చైతన్యరథం): తప్పు చేసిన వారిని శిక్షించాల్సిన పోలీసులే, తప్పుడు కేసులు నమోదు చేయడం ఎక్కడి న్యాయమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అనుకూలంగా తెలుగుదేశం పార్టీవారిపై పోలీసులు తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో పోలీసులే టెర్రరిజాన్ని సృష్టిస్తున్నారు. పుంగనూరులో కొంతమంది పోలీసులకు గాయాలైతే దాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వమే భయోత్పాత వాతావరణం సృష్టించి తెలుగుదేశం వారిని గ్రామాల్లో లేకుండా తరిమేస్తోంది. దీనికి పభుత్వం స్వస్తి పలకాలి, పుంగనూరు ప్రాంతంలో శాంతి నెలకొల్పాలి. కేసులను బూచిగా చూపి టీడీపీ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పోలీసులపై దాడి అని పుంగనూరు, మదనపల్లి, అంగళ్లులలో టీడీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయడం ఎక్కడి న్యాయం, ఎక్కడి ధర్మం? కొంతమంది పోలీసులు అధికార పార్టీకి దాసోహం చేస్తూ, నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్నారు. ఆడవారు, వృద్ధులు, చిన్నపిల్లలని కూడా చూడకుండా వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అధికార పార్టీతో పెట్టుకుంటే మీకు ఇదే గతి పడుతుందని భయపెడుతున్నారు, ఇది చాలా అన్యాయం. ఏ కేసైనా పోలీసులు పద్ధతి ప్రకారం దర్యాప్తు చేయాలి. లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులపాలవుతారు. ప్రతిదాంట్లో ఏడెనిమిది కేసులు నమోదు చేసి.. ఇతరులు అని రాసి కనిపించిన ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తని ఇతరుల జాబితాలో ఇరికించి జైలుకు పంపాలని ప్రభుత్వం కుట్ర పన్నింది. పుంగనూరు పోలీసులు అశాంతికి కారకులవుతూ, ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ అరాచకం పట్ల రాష్ట్ర డీజీపీ కలుగజేసుకొని ఈ వేధింపులను ఆపాలి. తెలుగుదేశం పార్టీ పుంగనూరులో కనపడకూడదని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెబితే పోలీసులు దానికి అనుగుణంగా నడుస్తారా? పోలీసులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చేస్తున్న భజన మానాలి. సంఘటనా స్థలంలో లేని వారిపై కూడా కేసులు పెట్టటం చాలా అమానుషం. హత్యయత్నం కేసుకి ఆ వేధింపులేమిటి? మీరే అరాచకం సృష్టిస్తే ఇంకెక్కడికి వెళ్లి చెప్పుకోవాలని పుంగనూరు టీడీపీ నాయకులు పోలీసులను ప్రశ్నిస్తున్నారు.. ఈ రోజు కోర్టులో ఒక్క కేసులో వాదించడానికి వివిధ ప్రాంతాల నుండి ఇంతమంది న్యాయవాదులు రావడం ప్రభుత్వ టెర్రరిజానికి నిదర్శనమని వర్ల రామయ్య అన్నారు.

## నోటీసులకు ధీటుగా సమాధానం ఇచ్చేందుకు సిద్ధమవుతున్న టీడీపీ



గన్నవరం (చైతన్యరథం): పోలీసులు ఇచ్చిన నోటీసులకు ధీటుగా సమాధానం ఇచ్చేందుకు టీడీపీ సిద్ధమవుతోంది. గన్నవరం యువగళం బహిరంగ సభలో ప్రసంగాలకు సంబంధించి బుధవారం పోలీసులు నోటీసులు ఇచ్చారు. బహిరంగ సభ వేదికపై ముఖ్యమంత్రి జగన్, మంత్రి ఆర్‌కే రోజాల పరువుకు భంగం కలిగించేలా ప్రసంగించారంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ లోకేష్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణకు నోటీసులు జారీ చేశారు. అయితే ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిన ముఖ్యమంత్రిని నిలదీస్తే, పోలీసులకు అది తప్పుగా ఎలా కనిపించిందని టీడీపీ వర్గాలు అంటున్నాయి. యువనేత లోకేష్, పొలిట్‌బ్యూరో సభ్యుడు అయ్యన్న పాత్రుడు తమ ప్రసంగాల్లో పోలీసులకు జరుగుతున్న అన్యాయాన్ని కూడా ప్రస్తావించారని టీడీపీ చెబుతోంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగినప్పుడు బాధితులపైనే అక్రమ కేసులు పెట్టింది వాస్తవం కాదా అని టీడీపీ నేతలు నిలదీస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీని లోకేష్ ప్రశ్నిస్తే, పోలీసులెందుకు అధికార పక్షాన్ని వెనకేసుకొస్తున్నారని తెలుగుదేశం వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

అయ్యన్న వ్యాఖ్యలు తప్పైతే పర్యాటకాభివృద్ధికి రోజా ఏం చేసిందో పోలీసులు సమాధానం చెబుతారా అని నిలదీస్తున్నారు. వీటన్నింటినీ సభా వేదిక ద్వారా ప్రశ్నించడం తప్పెలా అవుతుందని నేతలు అడుగుతున్నారు. టీడీపీ హయాంలో ఇసుక ఉచితంగా ఇచ్చామని.. ఇప్పుడు ఇసుక ధరలు అధికంగా పెరిగి, భవన నిర్మాణ రంగం కుదేలవటానికి ముమ్మాటికీ జగన్ అవినీతే కారణమని టీడీపీ స్పష్టం చేస్తోంది. ఇదే అంశాన్ని లోకేష్ ప్రస్తావించటం తప్పు ఎలా అవుతుందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ పార్టీ సభలో ప్రభుత్వ తప్పిదాలు ప్రశ్నించి, హామీల విస్మరణను విమర్శిస్తే పోలీసులకు సంబంధం ఏముంటుందని తెలుగుదేశం నేతలు ప్రశ్నిస్తున్నారు.

### పరువే లేని వ్యక్తుల పరువును ఎలా తీస్తామని కొనకళ్ల ప్రశ్న

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ యువనేత నారా లోకేశ్ కు పోలీసులు నోటీసులు ఇవ్వడంపై టీడీపీ నేత, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ విమర్శలు గుప్పించారు. పరువే లేని వ్యక్తుల పరువును తాము ఎలా తీస్తామని ఆయన ప్రశ్నించారు. ప్రజలను మోసగించి జగన్ అధికారంలోకి వచ్చారని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజలకు ముఖాలను చాటేస్తూ వైసీపీ నేతలు వారి పరువును వారే తీసుకున్నారని ఎద్దేవా చేశారు. సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడే కొడాలి నాని, వల్లభనేని వంశీలకు పోలీసులు నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోకేశ్‌కు తప్పుడు నోటీసులు ఇచ్చి పోలీసులు పరువు పోగొట్టుకున్నారని అన్నారు.

మరోవైపు యువగళం పాదయాత్ర వాలంటీర్ల కన్వీనర్ రవి నాయుడు మాట్లాడుతూ... లోకేశ్ భద్రతకు కూడా రానంత మంది పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చేందుకు వచ్చారని విమర్శించారు. లోకేశ్ పాదయాత్రకు ఆటంకాలు కలిగించే ప్రతి చర్యను అడ్డుకుంటామని చెప్పారు.

## ఔట్ సోర్సింగ్ గిరిజన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పొరుగు సేవల విధానంలో పనిచేస్తున్న గిరిజన ఉద్యగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని టీడీపీ గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ డిమాండ్ చేశారు. ఏజన్సీ ఏరియా మరియు మైదాన ప్రాంతాలలో వివిధ ప్రభుత్వ శాఖలలో సుమారుగా 20 ఏళ్లగా ఉపాధి హామీ పథకంలో వీ.ఆర్.పి, వెలుగులో సీసీలుగా, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, ఏకలవ్య, కస్తూర్బా గాంధీ,అలాగే గురుకుల పాఠశాలలో సి.ఆర్.టీలుగా పనిచేస్తున్నారని అన్నారు. వీటితో పాటు వర్కర్స్ గా, వాచ్ మెన్లుగా, విద్యుత్ శాఖలో లైన్మెన్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. అదే విధంగా అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో సి హెచ్ డబ్ల్యులు,చాలి చాలని వేతనాలతో పని చేస్తున్నారు. ఎన్నికలలో సమయంలో అధికారం వచ్చిన తక్షణమే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయడంతో పాటు వేతనాలు పెంచుతామని ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి మడమ త్రిప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారం పగ్గాలు వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించడమే కాకుండా 16 గిరిజన సంక్షేమ పథకాలను రద్దు చేశారు. తన స్వార్థ రాజకీయాల కోసం ఎస్టీ కమీ షన్‌కు సైతం నిర్వీర్యం చేస్తున్నాడు. హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో పేద గిరిజనులు సాగు చేసుకునే లక్షలాధి ఎకరాలు బడా పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేయాలని చూస్తున్నాడు.

## బత్తిని హరినాథ్ గౌడ్ కన్నుమూత

హైదరాబాద్: చేపమందు ప్రసాదం సోదరుల్లో ఒకరైన బత్తిని హరినాథ్ గౌడ్ తుదిశ్వాస విడిచారు. ప్రతి సంవత్సరం మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బత్తిని సోదరులు అస్తమా బాధితులకు చేపమందు పంపిణీ చేయడం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో బాధితులు వస్తున్నారు. గత 173 సంవత్సరాలుగా బత్తిని కుటుంబం చేపమందు అందిస్తున్నారు. అదే సంప్రదాయాన్ని బత్తిని సోదరులు కొనసాగిస్తున్నారు. హరినాథ్ గౌడ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు.

## ఎమ్మెల్యే జోగులు ఇంటిని ముట్టడించిన మున్సిపల్ కార్మికులు

విజయనగరం: విజయనగరం జిల్లా రాజాంలో వైసీపీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఇంటిని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ముట్టడించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కొంత కాలంగా మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆందోళనలో భాగంగా గురువారం ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించారు. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో దొంగ ఓట్ల కలకలం!

- అన్ని చోట్లా అదే తీరు



అమరావతి: రాష్ట్రంలో పల్లెలు మొదలు ప్రధాన నగరాల వరకు ప్రతీ చోటా కుప్పలు తెప్పలుగా బోగస్ ఓట్లు బయటపడుతున్నాయి. టీడీపీ కీలక నేతలు ఉన్న నియోజకవర్గాల్లో ఒకే ఇంటి నెంబర్ తో వందలకొద్దీ దొంగ ఓట్లు వెలుగు చూస్తున్నాయి. అదే సమయంలో వైసీపీ సానుభూతిపరులు, వాలంటీర్ల పేరిట మూడేసి ఓట్లు నమోదు చేస్తున్నారు. తమ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారంటూ టీడీపీ నేతలు ఆందోళనకు దిగుతున్నారు. అనంతపురం జిల్లాలో దొంగ ఓట్లపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఉరవకొండ, రాప్తాడు, ధర్మవరం తాడిపత్రి నియోజకవర్గాల్లో అత్యధికంగా దొంగ ఓట్లు నమోదు చేసినట్లు టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే ఉరవకొండకు చెందిన రిటర్నింగ్ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. అనంతపురం జిల్లాలో ఒక ఆశ్రమంలోని 600 ఓట్లను తొలగించేందుకు సిద్ధమైన తహసీల్దార్ పై వైసీపీ ఎమ్మెల్యే ఒకరు దాడి చేసినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సొంత ఊరిలో ప్రొద్దుటూరుకు చెందిన ఆయన బంధువుల ఓట్లు నమోదు చేసినట్లు గుర్తించిన మాజీ మంత్రి పరిటాల సునీత అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా ధర్మవరం నియోజకవర్గంలో 13 వేల బోగస్ ఓట్లు ఉన్నట్లు పుట్టపర్తి జిల్లా కలెక్టర్‌కు టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్ ఫిర్యాదు చేశారు. అదే సమయంలో తమ సానుభూతిపరుల ఓట్లు తొలగించారని పేర్కొన్నారు.

### తొలగించిన ప్రతి ఓటుపై పునఃపరిశీలన

ఓట్ల తొలగింపునకు సంబంధించి ఫామ్-7 దరఖాస్తులు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో ఎన్నికల సంఘం అప్రమత్తమయింది. రాష్ట్రంలో తొలగించిన ప్రతి ఓటుపై పునఃపరిశీలన జరపాలని జిల్లా ఎన్నికల అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. 2022 జనవరి 6 నుంచి తొలగించిన ఓట్లపై క్షేత్ర స్థాయిలో పునఃపరిశీలన జరపాలన్నారు. తొలగించిన ఓట్ల రికార్డులను క్రాస్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో సీనియర్ అధికారి సమక్షంలో తనిఖీ చేయాలన్నారు. ఈనెల 30లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

## వైసీపీ పాలనలో మామిడి రైతులకు మొండిచేయి

**- యువగళం పాదయాత్ర ఏర్పాట్లు పరిశీలించిన ప్రత్తిపాటి**



నూజివీడు (చైతన్యరథం): వైసీపీ పాలనలో మామిడి రైతులకు మొండిచేయి చూపారని.. ప్రోత్సాహం అందించకుండా మామిడి రైతును నిండా ముంచారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. నూజివీడు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ఏర్పాట్లను టీడీపీ నేతలతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. నేడు ముసునూరులో రచ్చబండ కార్యక్రమం, తుక్కులూరులో మామిడి రైతులతో లోకేష్ చర్చాగోష్ఠి నిర్వహించనున్న ప్రదేశంతో పాటు రాత్రి బస చేయనున్న పోతిరెడ్డిపల్లి విడిది కేంద్రం వద్ద ఏర్పాట్లను ప్రత్తిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నేడు నిర్వహించే చర్చాగోష్ఠిలో భాగంగా లోకేష్ నూజివీడు నియోజకవర్గంలోని మామిడి రైతుల సమస్యలు తెలుసుకుని వారి నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారని అన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులకు లోకేష్ భరోసా కల్పించి టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న ప్రణాళికను వివరిస్తారని ప్రత్తిపాటి తెలిపారు. రైతు సంక్షేమ ప్రభుత్వమంటూ పదే పదే చెప్పే సీఎం జగన్ మాటలకు.. వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని ప్రత్తిపాటి విమర్శించారు. వైసీపీ సర్కారు విధానాలతో మామిడి రైతులు కోలుకోలేని రీతిలో దెబ్బతిన్నారని ప్రత్తిపాటి తెలిపారు. టీడీపీ హయాంలో మామిడికి బీమా అమలు చేశామని.. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక బీమా నుంచి మామిడి పంటను తప్పించిందని ప్రత్తిపాటి మండిపడ్డారు.

## పరిగి బస్‌స్టాండ్‌లో చిరు వ్యాపారులను ఆదుకోండి

**- నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక షెడ్లు వల్ల చిరు వ్యాపారులకు , ప్రయాణికులకు ఇక్కట్లు**



హిందూపురం (చైతన్యరథం) : మున్సిపాలిటీనందు పరిగి బస్టాండ్‌లో హెూల్సేల్ కూరగాయల మార్కెట్ వారి కోసం నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక షెడ్లు వలన ఇన్ని సంవత్సరాలుగా అక్కడ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్న వందకు పైగా కుటుంబాలు పరిస్థితి దయనీయంగా మారిందని టీడీపీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు అక్కడికి చేరుకుని మద్దతుగా నిలిచి, వారితో మాట్లాడినారు. పేదలైన చిరు వ్యాపారులకు, అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఫోన్లో కమిషనర్‌తో మాట్లాడారు. హెూల్సేల్ కూరగాయల మార్కెట్‌కు పరిగి బస్ స్టాండ్ పడమరగా సిండికేట్ ఫార్మర్ సొసైటీ వున్న ప్రదేశంలో కేటాయిస్తున్నట్లు కౌన్సిల్ తీర్మానం జరిగిందని ఇప్పుడు పరిగి బస్టాండ్‌లో మిగతా ప్రాంతంలో కూడా షెడ్లు నిర్మాణానికి చేయాల నుకోవడం, అన్యాయమని దీనివల్ల ప్రయాణీకులకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకొని, చిరు వ్యాపారులకు ప్రయాణీకులకు, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లేకుండా తాము ఆందోళనకు దిగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్, తెలుగు మహిళ పార్లమెంట్ అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పరిమళ, బీసి సెల్ పట్టణ అధ్యక్షులు దుర్గా నవీన్, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### అప్రకటిత విద్యుత్ కోతలతో

# అంధకారంగా మారిన రాష్ట్రం

- కరెంటు కోతల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు,రైతులు
- శక్తికి మించి ఖర్చు చేస్తూ జనరేటర్లు వినియోగిస్తున్న అక్వా రైతులు
- అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసిన వైసీపీ
- చంద్రబాబు పాలనలో కరెంటు కోతలు లేవు, ఛార్జీల బాదుడు లేదు.
- నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి



కోవూరు (చైతన్యరథం) : రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా రాష్ట్ర ప్రభుత్వం వేళా, పాళా లేకుండా గంటల కొద్ది అప్రకటిత కరెంటు కోతలు విధిస్తున్నది. రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, అంధకారంలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని చేజర్ల జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ..ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అయితే గంటల కొద్ది కరెంటు కోతలు విధిస్తున్నారు. అది కూడా రాత్రి పూట గంటల కొద్ది కరెంటు కోతలు విధిస్తున్నందువలన, ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతమన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కరెంటు కోతలు విధిస్తున్నందువలన అక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అక్వా రైతులు రొయ్యలను కాపాడుకోవడం కోసం, జనరేటర్లు ఉపయోగించాల్సి వస్తుంది. దీని వలన ప్రతి రైతు పై ప్రతి రోజూ రెండు వేల నుండి మూడు వేలు అదనపు భారం పడుతుంది. ఎండా కాలంలో కరెంటు కోతలు ఉండటం చూసాము కానీ, వర్షా కాలంలో కరెంటు కోతలు ఉండటం వైసీపీ ప్రభుత్వంలోనే చూస్తున్నామని ఎద్దేవా చేశారు. గతంలో 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే సమయానికి రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉండి,ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేది. రోజుకు ఆరు నుండి ఎనిమిది గంటలు కోతలు ఉండేది. పరిశ్రమలకు సైతం వారానికి రెండు రోజులు పవర్ హాలిడే ఉండేది. అటువంటి సమయంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన రెండు నెలల్లోనే రాష్ట్రంలో కరెంటు కోతలు లేకుండా చేశారు. అంతే కాకుండా రాష్ట్రాన్ని విద్యుత్ మిగులు రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. అంతే కాకుండా చంద్రబాబు హయాంలో కరెంటు కోతలు లేవు విద్యుత్ ఛార్జీలు బాదుడు లేదు. విద్యుత్‌లో మిగులు రాష్ట్రంగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ నేడు జగన్ మోహన్ రెడ్డి అసమర్ధ పాలనలో విద్యుత్ లోటు ఏర్పడి ఏడా పెడా కోతలు విధిస్తున్నారు మరో వైపు విద్యుత్ ఛార్జీలు పెంచారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రంలో విద్యుత్ రంగం నిర్వీర్యం అయ్యింది. ఈ వాస్తవాన్ని ప్రజలు అందరూ గమనించాలి. ప్రభుత్వం వెంటనే అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తి వేసి ప్రజలను, రైతులను ఆదుకోవాలి. ఈ కార్యక్రమములో టీడీపీ నాయకులు జోనాదుల రవికుమార్, కలికి సత్యనారాయణ రెడ్డి, ఇంటురు విజయ్ బుదవరపు శివకుమార్, కుక్కం గోపాల్, సజ్జా అశోక్, కంటేపల్లి రవీంద్ర,వల్లేపు సురేష్, సొనగిరి బాబు,తుమ్మల లక్ష్మయ్య, తిరువాయిపాటి వేణుగోపాల్, నాటం సిన్నయ్య,నాటం క్రాంతి కుమార్,తదితరులు ఉన్నారు.

## కరాటే విద్యార్ధినులకు ఆదిరెడ్డి రూ. 13,200 ఆర్థిక సహాయం

- క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తంటూ హితవు
- క్రీడాకారులకు తెలుగుదేశం ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విజయం సాధించి జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనా ఆరుగురు కరాటే విద్యార్థినులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున రూ. 13,200 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నగరానికి చెందిన ఈ ఆరుగురు కరాటే విద్యార్థినులు అరుణ్ కుమార్ కరాటే ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ తీసుకుంటున్నారని, త్వరలో కేరళ రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు హాజరుకానున్న వీరికి ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో అక్కడకు వెళ్ళలేని పరిస్థితి నెలకొందన్న విషయం తమకు తెలిసిందన్నారు. క్రీడల్లో రాణిస్తే బంగారు వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆలోచించి వారికి రవాణా ఖర్చుల నిమిత్తం రూ. 13,200 లను తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున అందించామన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఆ సమయంలో నగరంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఇక్కడ అప్పుడు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సమయంలో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అండ్ డార్మెంటరీస్ నిర్మాణానికి రూ. 11 కోట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేసి తీసుకు రావడం జరిగిందని గుర్తు చేశారు. అయితే ఏర్పైతే నిర్మాణం చేపట్టాలని కృషి చేసి తీసుకువచ్చిన జీవోను ప్రస్తుత అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, వైకాపా వారు పక్కన పెట్టి కొత్త జీవో తీసుకువచ్చారన్నారు. వారు తీసుకువచ్చిన జీవోలో కూడా నాడు తాము ఏవైతే పొందుపరిచామో అవే ప్రణాళికలతో జీవో తీసుకువచ్చి వారి మంత్రితో శంకుస్థాపన చేయించారన్నారు. శంకుస్థాపన చేసి ఏళ్లు గడుస్తున్నా నిర్మాణానికి కనీసం ఒక ఇటుకైనా వేసిన దాఖలాలు లేవని విమర్శించారు. అదే తాము తీసుకువచ్చిన అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌ను కొనసాగించి ఉంటే కనీసం 60 శాతం పనులు జరిగి ఉండేవన్నారు. మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అండ్ డార్మెంటరీ నిర్మాణం జరిగి ఉంటే, జాతీయ స్థాయి పోటీలను రాజమహేంద్రవరంలోనే నిర్వహించుకునే అవకాశం ఉండేదన్నారు. ఇండోర్ స్టేడియం మన రాజమహేంద్రవరంలో ఉండి ఉంటే వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చే వారన్నారు. దాని వల్ల మన రాష్ట్రానికి దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు వస్తుందన్నారు. అయితే వైకాపా పాలనలో క్రీడలకు అంత ప్రాధాన్యత లేకుండా పోయిందని, క్రీడాకారులకు ప్రోత్సాహం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అండ్ డార్మెంటరీస్ నిర్మాణం తప్పకుండా జరుగుతుందన్నారు. తద్వారా క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తామని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమండ్రి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొ[1రా చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## 415 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట (చైతన్యరథం) : పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో 415 రోజులుగా జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్‌లో అన్న దాన మహా యజ్ఞం నిర్విరామంగా కొనసాగుతున్నది. టిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 415 వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు,కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు,విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు, ఈరోజు అన్న క్యాంటీన్లో 816 మంది కడుపునిండా భోజనం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం చిన్నబాబు, మైనేని రాధాకృష్ణ అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొంధిలి బాలాజీ సింగ్, కొర్రకూటి సైదులు, దేవులపల్లి రామస్వామి, షేక్ అక్బర్, సర్వేపల్లి శ్రీనివాస్,కుంభ కోటి,ఎం శ్రీనివాసరావు, సూరా సతీష్, షేక్ బాషా, పూర్ణ ..మరియు .ఎస్ ఎల్ టి స్టాఫ్ పాల్గొన్నారు.

## టీడీపీ పెట్టిన భిక్షతోనే వంశీ, నాని ఈస్థాయిలో ఉన్నారు

- చరిత్ర మర్చిపోతే హీనులుగా మిగిలిపోతారు
- మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) : జగన్‌రెడ్డి కళ్ళల్లో పైశాచిక ఆనందాన్ని చూడటానికి కృష్ణ జిల్లా పరువు తీసిన వంశీ, వెల్లంపల్లి, కొడాలి నాని, దేవినేని అవినాష్‌లు ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... వల్లభనేని రమేష్‌కు ఇద్దరు కొడుకులు... వీళ్ల ప్రక్కన ఇంటి వాళ్లకు కూడా తెలియదు. వారిలో వల్లభనేని వంశీని విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించే వరకు వంశీ ఎవరో కూడా తెలియదన్నారు. 2009లో చంద్రబాబునాయుడు వంశీకి పార్టీలో చోటు ఇవ్వకపోతే అతని పేరు గన్నవరం ప్రజలకు కూడా తెలియదని, చంద్రబాబు పెట్టిన భిక్షతోనే వంశీ నేడు ఈ స్థాయిలో ఉన్నడనే విషయాన్ని మర్చిపోరాదన్నారు. కొడాలి నాని నోరు తెరిస్తే బూతులు మాట్లాడుతూ... లోకేష్ పై అవాకులు చవాకులు పేలుతున్నారని, పాదయాత్రకు వస్తున్న ప్రజాధారణ చూసి తట్టుకోలేని తాడేపల్లి ప్యాలెస్ పిల్లి వంశీ, కొడాలి నాని లాంటి వారితో మాట్లాడిస్తున్నారని అన్నారు. గుడివాడను కొడాలి నాని దోచుకుంటుంటే... వంశీ గన్నవరం ప్రాంతాన్ని దోచుకుంటున్నారని అన్నారు. క్యాసినో, పేకాట, గుండాట జూదాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తూ ఊరుకునేది లేదని, అవసరమైతే తొక్కుకుంటూ ముందుకు పోతామన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వంశీ, నానిలను తరిమికొడతామన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబన మహాశక్తితోనే : తెలుగు మహిళలు

- కొట్నూరు కొల్లకుంటలలో మహాశక్తి ప్రచారం..
- సమైక్య మహిళలతో సమావేశం మహాశక్తిపై అవగాహన కరపత్రాల పంపిణీ



హిందూపురం (చైతన్యరథం): శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో హిందూపురం పట్టణం కొట్నూరు కొల్లకుంటలలో తెలుగు మహిళ ఆధ్వర్యంలో మహాశక్తి ప్రచారం నిర్వహించారు వార్డులో తెలుగు మహిళలు ఇంటింటికి తిరుగుతూ మహాశక్తిపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే సమైక్య సంఘాల మహిళలతో సమావేశమై మహాశక్తి పథకాలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా రాణించాలని మహిళల్ని ఆర్థికంగా ఎదగడానికి తెలుగుదేశం ప్రభుత్వం గతంలో ఎన్నో రకాలుగా సహాయసహకారాలు అందించడం జరిగిందని చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారి ఆర్థిక ఉన్నతికి తోడ్పాటు అందించారని గుర్తు చేశారు.

ఇదే సందర్భంలో మహిళల కోసం ప్రత్యేకంగా మహాశక్తి సూపర్ సిక్స్ రూపొందించారని ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన మహాశక్తి ద్వారా మహిళలకు అద్భుతమైన పథకాలు పొందుపరిచారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వస్తే మహాశక్తి ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కు ఎంతగానో కృషి చేస్తుందని అందుకు మహిళలు తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి పరిమళ పార్లమెంట్ కార్యదర్శి చెన్నమ్మ అంగన్వాడీ రాష్ట్ర కార్యదర్శి వెంకటలక్ష్మి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి ఖ్యాతిని ప్రపంచానికి చాటుదాం

- నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది
- రూ.2.29 కోట్ల ఎంపీ నిధులతో నిర్మించిన కొండపల్లి బొమ్మల తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ కేశినేని నాని, కలెక్టర్ ఢిల్లీరావు



కొండపల్లి (చైతన్యరథం) : కొండపల్లి పట్టణంలో రూ. 2.29 కోట్ల ఎంపీ నిధులతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించిన కొండపల్లి బొమ్మల తయారీ, విక్రయ భవన సముదాయాన్ని గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుతో కలిసి ఎంపీ కేశినేని నాని ప్రారంభించారు. అనంతరం సీనియర్ కళాకారులను సన్మానించి కొండపల్లి బొమ్మల కళాకారులకు టూల్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ... విశిష్టమైన కొండపల్లి బొమ్మల తయారీలో ప్రపంచాన్ని ఆకర్షించడం జరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా కొండపల్లి గ్రామానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. కానీ కొండపల్లి బొమ్మల తయారు చేసే కార్మికులకు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి చేయూత అందించాలనే ఉద్దేశంతో ఎంపి నిధుల నుంచి నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఏన్నో ఏళ్లుగా ఎన్నో ఇబ్బందులకు, కష్టాలను ఓర్చి కొండపల్లి బొమ్మల తయారీ కళను కాపాడుతున్న కళాకారుల ప్రతిభను ఈ సందర్భంగా ఎంపీ నాని కొనియాడారు. కొండపల్లి బొమ్మల తయారీపై ఆధారపడిన కళాకారులకు అవసరమైన శిక్షణా తరగతులు మరియు మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా చేతివృత్తులపై ఆధారపడిన ఎంతో మందికి మేలు చేకూరుతుందన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పాటు అవసరమైతే టాటా ట్రస్ట్ వంటి సంస్థల సహకారం కూడా తీసుకుని కొండపల్లి బొమ్మలకు అంతర్జాతీయంగా మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తానని నాని హామీ ఇచ్చారు. కొండపల్లి బొమ్మలు ఖండాంతరాలు దాటి వెళ్ళి మన కొండపల్లి ఖ్యాతిని ప్రపంచానికి తెలిసేలా చేయాలని ఆకాంక్షించారు. కొండపల్లి బొమ్మల కళాకారులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఎటువంటి అవసరం వచ్చినా తనని సంప్రదించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బొమ్మసాని సుబ్బారావు, మల్లెల శ్రీనివాస్ బాబు, కొండపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కౌన్సిలర్ ముప్పసాని భూలక్ష్మి, కరిమికొండ బాలాజీ,ఎక్స్ ఎంపీటీసీ హైదర్, గొర శ్రీనివాసరావు, కోయ వెంకట్రావు, అందే చిట్టిబాబు, చల్లా వెంకట్రావు, రాష్ట్ర టీఎన్ టీయూసీ నాయకులు రెంటిపల్లి శ్యామ్, మైలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత పోతురాజు, మైలవరం ఎక్స్ జెడ్పిటిసి రాయల లీల ప్రసాద్, కోటేశ్వరరావు, బాడిస కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# పరువులేని వ్యక్తుల పరువు ప్రత్యేకంగా తామెలా తీస్తాం?

- సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడే వంశీ, కొడాలి నానిలకు నోటీసులు ఎందుకు ఇవ్వలేదు?
- కొనకళ్ల నారాయణరావు మండిపాటు



కృష్ణా జిల్లా (చైతన్యరథం) : పరువు లేని వ్యక్తుల పరువు ప్రత్యేకంగా తామెలా తీస్తామని మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల్ని మోసగించి అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ముఖం చాటేస్తూ వాళ్ల పరువు వాళ్లే తీసుకున్నారన్నారు. తరచూ సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడే వంశీ, కొడాలినానిలకు నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తప్పుడు నోటీసులతో పోలీసులే పరువు పోగొట్టుకున్నారన్నారు. యువగళం పాదయాత్ర మహాసంగ్రామంలా గన్నవరం నియోజకవర్గంలో లక్షలాది జనసంద్రంతో విజయవంతం అవడం చూసి ఓర్వలేక ఈ వైసీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న కుట్రని వారు అన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినఈ యువకులం పాదయాత్ర ఆగదని అలాగే రానున్న ప్రజాక్షేత్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపు తధ్యమని అన్నారు. తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువగళం పాదయాత్ర వాలంటీర్ల కన్వీనర్ రవి నాయుడు మాట్లాడుతూ.. లోకేష్ పాదయాత్ర భద్రతకు రానంతమంది పోలీసులు నిన్న నోటీసులిచ్చేందుకు వచ్చారన్నారు. వైసీపీ నేతలు దోచుకుంది, దాచుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకునే చర్యలన్నింటినీ అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. కాగా.. గన్నవరం బహిరంగ సభ నిర్వహణపై యువగళానికి నిన్న పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. గన్నవరం బహిరంగ సభ వేదికపై ముఖ్యమంత్రి, మంత్రి ఆర్.కె.రోజాల పరువు తీసారంటూ నోటీసులు జారీ చేశారు. తమ నోటీసులకు వివరణ ఇవ్వాలంటూ లోకేష్, కొనకళ్ల నారాయణకు పోలీసులు ఆదేశాలు ఇచ్చారు. అయితే పోలీసులు ఇచ్చిన నోటీసులకు ధీటుగా సమాధానం ఇచ్చేందుకు తెలుగుదేశం సిద్ధమవుతోంది. ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిన ముఖ్యమంత్రిని నిలదీస్తే, పోలీసులకు అది తప్పుగా ఎలా కనిపించిందని టీడీపీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

# గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి : డేగల ప్రభాకర్

- చంద్రబాబు పాలనతోనే ప్రజల కష్టాలు గట్టెక్కుతాయి
- అభివృద్ధిని గాలికొదిలేసిన, ధనార్జనే లక్ష్యంగా వైసీపీ నాయకులు
- యువగళం పాదయాత్ర నా భూతో నా భవిష్యత్



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ పరిపాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. గురువారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనతోనే ప్రజల కష్టాలు గట్టెక్కుతాయన్నారు. నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని గాలికొదిలేసి అక్రమ ధనార్జన లక్ష్యంగా వైసిపి నాయకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి నిజాయితీగా గెలిచే ధైర్యం లేక అక్రమంగా ఓట్లను తొలగిస్తూ, దొంగ ఓట్లను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మూకుమ్మడిగా ఓటర్లను తొలగించే అధికారం ఎవరికి లేదని ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పిందని ప్రభాకర్ గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అధికార దాహంతో అలివి గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నట్టేట ముంచేశారన్నారు. యువగళం పాదయాత్ర నా భూతో నా భవిష్యత్తుగా రాష్ట్ర రాజకీయాల్లో ఒక మైలురాయిగా జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పట్టాలపై ఎక్కించి అన్ని వర్గాలకు చేయూతనిచ్చి ముందుకు నడిపించే విధంగా తెలుగుదేశం పార్టీ బాధ్యత తీసుకుంటుందన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వెంకట్, తాడివాక సుబ్బారావు, షేక్ కరిముల్లా, ఎర్రగోప్పు నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు రవి, బండ్లమూడి మధు, కొండేపు శేఖర్, ఎదల రమేష్, బొక్కిసం శివరాం, పర్చూరి రాము, నారాయణరెడ్డి,ఉప్పు శీను, తదితరులు పాల్గొన్నారు.

## తప్పును ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?

- మండిపడ్డ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



అనంతపురం (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు రోజు తాము శాంతియుతంగా నిరసన తెలిపితే తమపై అక్రమంగా కేసు బనాయించడం అన్యాయమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజ మెత్తారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది మార్చి 19న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు పూర్తయి భూమిరెడ్డి రామగోపాలరెడ్డి విజయం సాధించినా, ఎన్నికల అధికారి ఫలితం ప్రకటించకుండా వెళ్లిపోయారన్నారు. నిబంధనల ప్రకారం ఫలితాన్ని ప్రకటించాలని తాము ఆరోజు ఇంజనీరింగ్ కళాశాల ఎదుట ఆందోళన చేశామన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు అప్పట్లో పోలీసులు తమకెలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. ఆరోజు సంఘటనపై తనను ఎ1 ముద్దాయిగా చేర్చినట్లు తాజాగా 41-ఎ నోటీసు, అనంతపురం ఒకటో పట్టణ పోలీసులు ఇచ్చారన్నారు. తనతో పాటు టీడీపీ ముఖ్య నాయకులు టి.కె. పార్థసారథి, పరిటాల సునీత, వైకుంఠం. ప్రభాకర్ చౌదరి, పరిటాల శ్రీరామ్, కడప శ్రీనివాసరెడ్డి, రామగోపాలరెడ్డితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును జగన్ సర్కారు నిరంకుశంగా కాలరాస్తోందని కాలవ మండి పడ్డారు.

ఇలాంటి పోలీసు నిర్బంధాన్ని మునుపెన్నడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని అడుగడుగునా దెబ్బ తీస్తూ, అరాచక పాలన సాగిస్తున్న సీఎం. జగన్ రెడ్డికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరిం చారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ప్రజాస్వామ్య పరిరక్షణకు తాము చేసే పోరాటాల్లో రాజీ ఉండదని స్పష్టం చేశారు.

## అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్

- ఉమ్మడి కర్నూలు జిల్లా రాష్ట్ర టీడీపి ఇన్‌ఛార్జి ప్రభాకర్ చౌదరి ఆరోపణ
- పిట్ట కథల బుగ్గనా ఇక చాలించు నీ కథలు అంటూ మండిపడ్డ యం.యల్.సి. బి.టి. నాయుడు



కర్నూలు (చైతన్యరథం): రాష్ట్రంలో వై.యస్. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వివిధ పార్టీలను, ప్రతిపక్ష పార్టీలను దెబ్బతీసి, వాటికి ఉనికి లేకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారనీ కర్నూలు, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం టీడీపీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ వైకుంటం ప్రభాకర్ చౌదరి ఆరోపించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, కర్నూలు నందు పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్సీ బి.టి. నాయుడు అకెపోగు ప్రభాకర్‌తో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా వసమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీల వారు జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అలాంటి వారిపై ప్రభుత్వ వ్యవస్థలను అడ్డం పెట్టుకొని తప్పుడు కేసులు పెట్టడం, వారి ఆర్థిక మూలాలపై దెబ్బతీయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారనీ, అంతేగాక రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారాన్ని దక్కించుకునేందుకు నానా అడ్డదారులు వెతుక్కున్నారనీ, ముఖ్యంగా ఓటర్ల జాబితాను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారనీ, వాలంటరీల ద్వారా తెలుగుదేశంపార్టీ బలంగా ఉన్న ప్రాంతాలలోని ఓటర్లను తొలగించడం, పోలీసులు, ఇతర నిఘా వ్యవస్థల ద్వారా సమాచారాన్ని సేకరించి వేలాది మంది ఓట్లను తొలగించే చర్యలకు పూనుకున్నారు. బిటి నాయుడు మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్లో 2వ స్థానంలో ఉన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి అసెంబ్లీలోనే పిట్టకథలు చెప్పేవారు, ఆర్థిక మంత్రిగా రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల మేరకు అప్పులు చేసి, రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్రప్రదేశ్ మార్చి పుట్టబోయే బిడ్డకు లక్షా ఇరవై ఆరువేల రూపాయల భారంపడేలా చేశావు, అలాంటి మీరు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో పర్యటించిన సందర్భంలో కొన్ని సత్యదూరమైన మాటలు మాట్లాడారు. జి.డి.పి. మేమే కట్టామన్నారు. పోలవరం మేమే నిర్మించామన్నారు. కనుక కర్నూలు, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని తెలుగుదేశంపార్టీ శ్రేణులు ప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాన్ని చేసేందుకు పార్టీ ఇన్‌ఛార్జీల సహకారంతో ముందుకు వెళ్లాలనీ తెలియజేశారు.

## ఎవరి హయాంలో
# మేలు జరిగిందో ప్రజలు గమనించాలి

- గతంలో ఏం హామీ ఇచ్చారు.. ఇప్పుడు ఏం చేస్తున్నారు
- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత
- రాప్తాడులో ఈసారి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలి



రాప్తాడు (చైతన్యరథం): ఏ ప్రభుత్వ హయాంలో మేలు జరిగిందో ప్రజలే ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. ఎన్నికల ముందు సంక్షేమ పథకాల విషయంలో ఏం చెప్పారు.. ఇప్పుడు వాటిని ఎలా అమలు చేస్తున్నారన్నది ప్రజలు గుర్తించాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం, నసనకోట పంచాయతీ, కొత్తగేరి గ్రామంలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఇంటింటా తిరుగుతూ మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన పథకాల కరపత్రాలను అంద జేశారు. అలాగే మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను సునీత వివరించారు. ఎన్నికలకు ముందు అమ్మఒడి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ ఇస్తామన్నారన్నారు. కానీ ఇప్పుడు ఒక్కరికే అని కొర్రీ లు పెట్టారన్నారు. పింఛన్ 3వేలు చేస్తామని ఆ హామీ విషయంలో కూడా మాట తప్పారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం 13వేలు ఇస్తామని చెప్పి.. కేంద్రం ఇచ్చే సొమ్ముతోనే సరిపెట్టుకోవాలన్నారు. ఈ వాస్తవాలన్నీ ప్రజలు గమనించాలన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పథకాలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు.

**రాప్తాడులో ఈసారి టీడీపీ జెండా ఎగరాలి**

రాప్తాడు నియోజకవర్గంలో ఈసారి తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరి తీరాలని ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు వైకుంఠం మల్లికార్జున పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో మాజీ మంత్రి పరిటాల సునీతతో కలసి గురువారం పార్టీ యూనిట్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఓటరు వెరిఫికేషన్ జరుగుతున్న తరుణంలో పార్టీ శ్రేణులంతా దీనిపై దృష్టి సారించాలన్నారు. శుక్రవారంతో ఇంటింటా ఓటర్ సర్వే గడువు ముగుస్తుందని.. చివరి రోజు నాయకులు వీలైనంతగా దొంగ ఓట్లను గుర్తించాలన్నారు.

మరోవైపు గడువు ముగిసినప్పటికీ దొంగ ఓట్లు ఉన్నట్టు గుర్తిస్తే వాటిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేద్దామన్నారు. గత ఎన్నికల్లో రాప్తాడులో పరిటాల కుటుంబం ఓటమి పై ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారని.. ఈసారి అలాంటి తప్పిదం జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాయ మాటలు, దొంగ ఓట్లతో, అడ్డదారుల్లో ఎమ్మెల్యే అయ్యారని.. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో ఆయన్ని ఓడించి తీరాలన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడితేనే రాష్ట్రానికి భవిష్యత్



- సత్తెనపల్లి నియోజకవర్గంలో కన్నా ఇంటింటి ప్రచారం

సత్తెనపల్లి (చైతన్యరథం): మహానాడు వేదికగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సత్తెనపల్లి నియోజకవర్గంలో ఉధృతంగా కొనసాగుతుంది. గురువారం ముప్పాళ్ళ గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎక్కడికక్కడ ప్రజలకు తెలియ జేస్తూ ముందుకు సాగారు. అవినీతి, అక్రమ దాడులు, అఘాయిత్యాలే తప్ప ఉపాధి, అభివృద్ధి ఊసే లేని వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడితేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని కన్నా ప్రజలకు వివరించారు.

వైసీపీ పాలనలో అన్ని విధాల నాశనమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే, అభివృద్ధి పథంలో నడిపించాలంటే మళ్లీ చంద్రబాబు సీఎం కావాలంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. 2024లో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్లకూరులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



గూడూరు (చైతన్యరథం) : మాజీ శాసన సభ్యులు,పాశం సునీల్ కుమార్ ఆదేశాను సారం చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షుడు వి. వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన ఉడతావారిపాలెం గ్రామంలో భవిషత్తుకి గ్యారెంటీ ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ ప్రచారంలో నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సన్నారెడ్డి వెంకటరమణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అన్నం మునిశేఖర్‌గౌడ్ సహకారంతో, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి ఆధ్వర్యంలో గ్రామం నందు ఇంటింటికీ సంక్షేమ పథకాలను గురించి తెలుపుతూ, వారు మద్దతు తెలుపుతూ ఇచ్చిన పసుపు దారాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి నాయకులు నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి దాసరి శైలజ,మండల మహిళా అధ్యక్షులు నెలటూరు సుప్రజ,పార్లమెంట్ కార్యదర్శి గుండాల భారతి, నియోజక వర్గ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరులో టీడీపీ తడాఖా చూపిస్తాం

- ఎస్సీ,ఎస్టీ, బీసీల మద్దతు చంద్రబాబుకే
- టీడీపీలో చేరిన 10 కుటుంబాలు

కందుకూరు (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చేపట్టిన 'ఇంటింటికి మీ ఇంటూరి కార్యక్రమం' 15వ రోజు, గుడ్లూరులోని యాదవపాలెంలో గురువారం సాయంత్రం జరిగింది. స్థానికులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని నాగేశ్వరరావుకి మద్దతు తెలిపారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ప్రచారంలో భాగంగా, ఆయన ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో పథకాలను వివరించారు. పార్టీ అధికారంలోకి వస్తే, వివిధ వర్గాల ప్రజల కోసం అమలు చేయబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కందుకూరు నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు మేలు చేసింది తెలుగుదేశం పార్టీయే అన్నారు. మాలకొండ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, ఇంకా అనేక పదవులను ఇచ్చి గౌరవించిందన్నారు. పార్టీ పదవుల్లోనూ న్యాయం చేసామని, ముఖ్యంగా మహిళలను అన్ని విధాలుగా ప్రోత్సహించామని తెలిపారు. కానీ



కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాలలో వెనుకబడిన వర్గాల కోసం ఏం చేశారో చెప్పాలని నాగేశ్వరరావు ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడల్లా తనకు అనుకూలమైన నేతలకే స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమైన పదవులు కట్టబెట్టారని, ఏనాడూ పేద వర్గాలకు న్యాయం చేయలేదని విమర్శించారు. ఇసుక, మట్టి, రేషన్ బియ్యం, అక్రమ మద్యం దందాలను కనుసన్నల్లో నడిపిస్తూ, పైకి మాత్రం సుద్దులు చెబుతుంటారని నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తెలుగుదేశం జెండా ఎగురేసి, పసుపు సైన్యం తడాఖా చూపిస్తామన్నారు. గుడ్లూరు మండల కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని, ప్రజలు మెచ్చేలా పరిపాలన చేస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

**తెలుగుదేశం పార్టీలో 10 కుటుంబాలు చేరిక**

ఈ సందర్భంగా యాదవపాలెం కు చెందిన పది కుటుంబాల వారు వైసీపీని వీడి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

## సూర్యుడిపై అధ్యయనానికి ఇస్రో సిద్ధం

- సెప్టెంబర్‌లో ఆదిత్య ఎల్-1 ప్రయోగం




ఢిల్లీ : చంద్రుడుపై అధ్యయనానికి చంద్రయాన్ -3 విజయవంతం చేసిన ఇస్రో.. ఇప్పుడు సూర్యుడిపై అధ్యయానికి సిద్ధమౌతుంది. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఆదిత్య ఎల్ -1ను సెప్టెంబర్ మొదటివారంలో ప్రయోగించే అవకాశం ఉందని ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ తెలిపారు. చంద్రునిపై చంద్రయాన్-3 సక్సెస్ అయిన కొన్ని గంటల్లోనే ఈ సంఘటన సంతరించుకోవడం ప్రాధాన్యతనిచ్చింది.

ఆదిత్య ఎల్ 1 అనేది సూర్యుని గురించి అధ్యయనం చేసే మొదటి అంతరిక్ష ఆధారిత భారతీయ మిషన్. అంతరిక్ష నౌకను భూమి నుండి 1.5 మిలియన్ కి.మీ దూరంలో సూర్య-భూమి వ్యవస్థ లాగ్రాంజ్ పాయింట్ 1(ఎల్1) చుట్టూ ఒక హాలో కక్ష్యలో ఉంచబడుతుంది. ఎల్1 పాయింట్ చుట్టూ ఉన్న హాలో ఆర్బిట్‌లో ఉంచబడిన ఉపగ్రహం ఎటువంటి క్షుద్ర-గ్రహణాలు లేకుండా సూర్యుడిని నిరంతరం వీక్షించే ప్రధాన ప్రయోజనాన్ని కలిగి ఉంటుంది. ఇది సౌర్యకార్యకలాపాలను, నిజ సమయంలో అంతరిక్ష వాతావరణంపై దాని ప్రభావాన్ని గమనించడం ద్వారా ఎక్కువ ప్రయోజనాన్ని అందిస్తుంది.

## కులు జిల్లాలో కొండచరియ బీభత్సం

- కుప్పకూలిన ఏడు భవనాలు..
- ఈ ఘటనలో ప్రాణనష్టం జరుగలేదు



న్యూఢిల్లీ : హిమాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి ప్రకోపం చల్లారడం లేదు. వరదలతో అతలాకుతలమైన ఈ రాష్ట్రంలో తాజాగా కొండచరియ విరిగిపడటంతో ఏడు బహుళ అంతస్థుల భవనాలు కుప్పకూలిపోయాయి. శిథిలాల క్రింద చిక్కుకున్నవారిని కాపాడటం కోసం జాతీయ, రాష్ట్ర విపత్తు స్పందన దళాలు హుటాహుటీన రంగంలోకి దిగాయి. కులు-మండీ హైవేపై వందలాది వాహనాలు చిక్కుకున్నాయి.

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ఇచ్చిన ట్వీట్‌లో, అన్ని , కులులలో పరిస్థితి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వాణిజ్య భవనం కుప్పకూలిపోవడానికి సంబంధించిన వీడియో తనను తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. అధికారులు ఈ ప్రమాదాన్ని ముందుగానే గ్రహించి, ఈ భవనాన్ని రెండు రోజుల క్రితమే ఖాళీ చేయించారని తెలిపారు. సీనియర్ పోలీసు అధికారి సంజయ్ కుందు మాట్లాడుతూ, ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం జరగలేదన్నారు. ముందు జాగ్రత్త చర్యగా ఈ భవనాన్ని ఇటీవలే ఖాళీ చేయించామన్నారు. రాష్ట్రంలో గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలో ఇప్పటికే అనేక చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# టై బ్రేకర్‌లో పోరాడి ఓడిన ప్రజ్ఞానంద

- చెస్ ప్రపంచకప్ విజేత మాగ్నస్ కార్ల్‌సన్ -

బాకు : చెస్ ప్రపంచకప్ ఛాంపియన్‌గా మరోసారి వరల్డ్ నంబర్‌వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ నిలిచాడు. ఎంతో ఉత్కంఠ రేపిన వరల్డ్ కప్ చెస్ ఫైనల్ టై బ్రేకర్ చప్పగా ముగిసింది. మంగళ, బుధవారాల్లో జరిగిన తొలి రెండు గేమ్స్ డ్రాగా ముగియడంతో గురువారం నాడు టై బ్రేకర్ నిర్వహించగా నార్వేకు చెందిన మాగ్నస్ కార్ల్‌సన్ 1-0 తేడాతో విజయం సాధించాడు. చిన్న వయసులోనే ప్రపంచ ఛాంపియన్‌గా నిలుద్దామని ప్రయత్నించిన ప్రజ్ఞానందకు చివరకు నిరాశే మిగిలింది.

గురువారం జరిగిన టై బ్రేకర్‌లో కార్ల్‌సన్ స్కోరు 1.5, ప్రజ్ఞానంద స్కోరు 0.5గా నమోదయ్యాయి. ముఖ్యంగా టై బ్రేకర్‌లో కార్ల్‌సన్ దూకుడుగా ఆడాడు. తొలి గేమ్‌లో విజయం సాధించిన అతడు రెండో గేమ్‌ను డ్రాగా ముగించాడు. తమిళనాడుకు చెందిన 18 ఏళ్ల ప్రజ్ఞానంద టై బ్రేకర్ తొలి గేమ్‌ను తెల్లపావులతో ఆడి ఆరంభంలో కార్ల్‌సన్‌ను ఒత్తిడికి గురిచేశాడు. అయితే తన అనుభవాన్ని ఉపయోగించి ప్రజ్ఞానందను కార్ల్‌సన్ వెనక్కి నెట్టాడు. అంతేకాకుండా ఎత్తుకు పైఎత్తులు వేసి తొలి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. దీంతో రెండో గేమ్‌లో ప్రజ్ఞానంద తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ రెండో గేమ్‌లో కూడా అతడు వెనుక బడ్డాడు. రెండో గేమ్‌ను కార్ల్‌సన్ తెల్లపావులతో ఆడగా ప్రజ్ఞానంద నల్లపావులతో ఆడారు. ప్రారంభం నుంచే మాగ్నస్ దూకుడుగా ఆడాడు. ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. కొద్ది సమయం తర్వాత ఇద్దరు ఆటగాళ్లు డ్రాకు అంగీకరించారు. దీంతో కార్ల్‌సన్ ఛాంపియన్‌గా నిలవగా.. ప్రజ్ఞానంద రన్నరప్‌గా నిలిచాడు.



ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న కార్ల్‌సెన్‌కి ఇది మొదటి ప్రపంచ కప్ విజయం కావటం గమనార్హం.

కాగా ఈ మ్యాచ్‌లో ఓడినప్పటికీ ప్రజ్ఞానంద కెనడాలో జరిగే క్యాండిడేట్స్ టోర్నమెంట్-2024కు అర్హత సాధించాడు. ఆ విధంగా, దిగ్గజ బాబీ ఫిషర్, కార్ల్‌సెన్ తర్వాత క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించిన మూడవ అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. ప్రస్తుతం జరుగుతున్న టోర్నమెంట్‌లోని విజయాలు కూడా క్యాండిడేట్స్ టోర్నమెంట్ - 2024కు అర్హత సాధించడంలో ప్రజ్ఞానందకు ఉపకరించాయి.

ప్రస్తుత టోర్నమెంట్‌లో ప్రపంచ నం.2 హికారు నకమురా, ప్రపంచ నం.3 ఫాబియానో కరువానాను ఓడించి ప్రజ్ఞానంద సంచలనాలు సృష్టించాడు. చెస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జరిగే చివరి ముఖ్యమైన ఘట్టం క్యాండిడేట్స్ టోర్నమెంట్. ఇది ప్రపంచ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో రెండవ అత్యంత ముఖ్యమైన టోర్నమెంట్. ఈ టోర్నమెంట్‌లో గెలిచిన ఆటగాడు చెస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్‌తో తలపడతాడు.

# ఇస్రో చీఫ్ సోమనాథ్‌ను సన్మానించిన సిద్ధరామయ్య



- చంద్రయాన్-3 విజయవంతంపై దేశ వ్యాప్తంగా సంబరాలు
- దక్షిణ ధ్రువంపై కాలుమోపిన తొలి దేశంగా భారత్
- భారత్ ప్రపంచ విజ్ఞాన రాజధానిగా సత్తా చాటింది

బెంగళూర్ : చంద్రుడి దక్షిణ ధ్రువంలోకి చంద్రయాన్-3 సేఫ్ ల్యాండింగ్ విజయవంతంగా పూర్తవడంతో దేశవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. మూన్ మిషన్ సక్సెస్ కావడంతో కర్నాటక సీఎం సిద్ధరామయ్య గురువారం ఇస్రో చీఫ్ ఎస్. సోమనాథ్‌ను సన్మానించారు. ఇస్రో సెంటర్‌ను సందర్శించిన సిద్ధరామయ్య అక్కడి శాస్త్రవేత్తలు, అధికారులు, సిబ్బందిని అభినందించారు. మూన్ మిషన్ విజయవంతమవడంతో మన దేశం చారిత్రక విజయం సాధించిందని, చంద్రుడి దక్షిణ ధ్రువంలో కాలుమోపిన తొలి దేశంగా భారత్ అరుదైన ఘనతను సాధించిందని సిద్ధరామయ్య విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. జాబిల్లిపై కాలుమోపడం చిన్న విషయం కాదని, ఇది అసాధారణ విజయమని ఆయన అన్నారు.

ఇస్రో ఎన్నో ఏండ్లుగా ఈ మిషన్‌పై కసరత్తు సాగిస్తోందని, 500 మంది శాస్త్రవేత్తలు దీనిపై పనిచేశారని చెప్పారు. బెంగళూర్‌లోని విధాన సౌధలో ఇస్రో చైర్మన్ సోమనాథ్ సహా శాస్త్రవేత్తలందరినీ సన్మానిస్తామని సీఎం వెల్లడించారు. ఈ ప్రత్యేక సందర్భంలో దేశానికి అద్భుత విజయాన్ని అందించిందన సోమనాథ్‌తో పాటు ఆయన బృంద సభ్యులందరినీ అభినందిస్తున్నానని సీఎం పేర్కొన్నారు. చంద్రయాన్ మిషన్ విజయానికి కారకులైన వారిని గౌరవించడం గర్వంగా ఫీలవుతున్నామని కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఇస్రో శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు. భారత శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఇది అద్భుత క్షణమని, ఇది భారత శాస్త్ర సాంకేతిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. భారత్ ప్రపంచ విజ్ఞాన రాజధానిగా సత్తా చాటిందని అన్నారు. రాబోయే తరాలు ఈ ప్రగతిని ముందుకు తీసుకు వెళతాయని ఆయన ఆకాంక్షించారు.

## భారత్‌లో జికా కలకలం

- ముంబయిలో ఓ వ్యక్తికి వైరస్ పాజిటివ్
- పూర్తిగా కోలుకున్న వ్యక్తి

ముంబయి : మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తికి జికా వైరస్ పాజిటివ్‌గా తేలింది. దాంతో ప్రజల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముంబయి చెంబూర్ సమీపంలోని ఎం-వెస్ట్ వార్డులో నివాసం ఉంటున్న 79 సంవత్సరాల వ్యక్తికి జికా వైరస్ సోకినట్లు తేలింది. ప్రస్తుతం అతడు పూర్తిగా కోలుకున్నాడని, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పేర్కొన్నారు. సదరు వ్యక్తి జులై 19 నుంచి జ్వరం, ముక్కు మూసుకుపోవడం, దగ్గుతో సహా పలు లక్షణాలు కనిపించాయి. మొదట ఓ ప్రైవేటు వైద్యుడి వద్ద చికిత్స తీసుకున్నాడు.

ప్రస్తుతం జికా వైరస్‌కు నిర్దిష్టంగా ఏ చికిత్స లేదు. నొప్పి నుంచి ఉపశమనం కోసం విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. జికా వైరస్‌ను తొలిసారిగా 1947లో ఉగాండాలోని జికా ఫారెస్ట్‌లో




తొలిసారిగా గుర్తించారు. 2015లో అమెరికాలో, బ్రెజిల్‌తో పాటు పలు దేశాలకు సైతం వైరస్ సోకింది. ఆఫ్రికా, నైరుతి ఆసియా, పసిఫిక్ ద్వీపాల్లో జికా వైరస్ కలకలం సృష్టించింది. 2016లో బ్రెజిల్‌లో ఈ వైరస్ కారణంగా సంక్షోభం ఏర్పడగా.. ఆ దేశాన్ని సంక్షోభం కుదిపేసింది. భారత్‌లో కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ కేసులు నమోదయ్యాయి. జికా వైరస్ సాధారణంగా దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఏడిస్ దోమల కారణంగా సోకుతుంది. మనిషిని కుడితే.. జికా సోకే ప్రమాదం ఉంటుంది. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలు ప్రజలకు సూచనలిస్తుంది.

## కదులుతున్న బస్సులో చెలరేగిన మంటలు



భువనేశ్వర్ : కదులుతున్న బస్సులో మంటలు చెలరేగాయి. అందులోని ప్రయాణికులు వెంటనే బస్సు నుంచి కిందకు దిగి ప్రాణాలు కాపాడు కున్నారు. అనంతరం ఆ బస్సు పూర్తిగా కాలిపోయింది. ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన ఒక బస్సు హైదరాబాద్ నుంచి ఒడిశాలోని సింహపల్లికి వెళ్తున్నది. గురువారం తెల్లవారుజామున కోరాపుట్ జిల్లాలోని బోరిగుమ్మ బస్టాండ్ వద్ద ఆ బస్సు టైర్ పేలింది. దీంతో బస్సుకు మంటలు వ్యాపించాయి.

కాగా, మంటలను గమనించిన ప్రయాణికులు వెంటనే బస్సు నుంచి కిందకు దిగారు. దీంతో అందరూ ప్రాణాలతో బయటపడ్డారు. అనంతరం కొన్ని నిమిషాల్లో ఆ బస్సు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. కొంత సేపటికి అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. బస్సు ప్రయాణికుల్లో ఎవరికీ ఏమీ జరుగకపోవడంతో అంతా ఊరట చెందారు.

# బ్రిక్స్‌లోకి కొత్తగా మరో ఆరు దేశాలు

## - ముచ్చటించుకున్న మోదీ, జిన్‌పింగ్



తమకు కేటాయించిన స్థానాలకు వెళుతూ మాట్లాడుకుంటున్న మోదీ, జిన్‌పింగ్



దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు సందర్భంగా బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా, భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్

జోహన్నెస్‌బర్గ్: ఇప్పటి వరకు ఐదు దేశాల కూటమిగా ఉన్న బ్రిక్స్‌లోకి కొత్తగా మరో ఆరు దేశాలు రానున్నాయి. అర్జెంటీనా, ఈజిప్ట్, ఇరాన్, ఇథియోపియా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలను కూటమిలో కొత్త శాశ్వత సభ్యులుగా చేరతాయని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా ఇతర సభ్య దేశాధినేతల సమక్షంలో ఆ ప్రకటన చేసిన రామఫోసా కొత్త దేశాల సభ్యత్వం వచ్చే జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా సభ్యులుగా ఉన్న విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రామఫోసా తెలిపారు.

### విస్తరణకు భారత్ మద్దతు

బ్రిక్స్ (8213) విస్తరణకు భారత్ ఎప్పుడో మద్దతు తెలిపిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కూటమి విస్తరించాలనే నిర్ణయం... భిన్న ధ్రువాల ప్రపంచంలో అనేక దేశాల విశ్వాసాలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. కాలానుగుణంగా మార్పులు అవసరమనే సందేశం కూటమి విస్తరణ ఇస్తోందన్నారు. కొత్తగా ఆరు దేశాలు చేరికకు సభ్య దేశాలు అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మూడు రోజుల పాటు జరిగిన సదస్సులో అనేక సానుకూల ఫలితాలు వచ్చాయని భారత ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు.

### మోదీ, జిన్‌పింగ్ మాటలు

బ్రిక్స్ సదస్సులో భారత్-చైనా అధినేతల మధ్య ప్రత్యేక భేటీ ఉంటుందా అనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నప్పటికీ అటువంటి సమావేశం జరగలేదు. కానీ తమకు కేటాయించిన స్థానాల వద్దకు నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ మధ్య స్వల్ప సంభాషణ చోటుచేసుకుంది. మోదీ ఏదో చెబుతుండగా... జిన్‌పింగ్ దాన్ని వింటూ ముందుకు సాగారు. సమావేశం అనంతరం ఇద్దరు నేతలు కరచాలనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వాస్తవానికి ప్రధాని మోదీ ప్రసంగించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ సమావేశంలో కూడా ఈ ఇద్దరు నేతలు వేదికను పంచుకుంటారని భావించారు. అయితే జిన్‌పింగ్ ఆ సమావేశానికి హాజరు కాకుండా, తనకు బదులుగా చైనా వాణిజ్య మంత్రి వాంగ్ వెంటావోను పంపారు.

షాంగై సహకార సంస్థ సమ్మిట్ కోసం 2022లో సమర్‌కండ్‌లో మోదీ, జిన్‌పింగ్ పాల్గొన్నప్పటికీ ద్వైపాక్షిక సమావేశం మాత్రం జరగలేదు. భారత్, చైనా సంబంధాల్లో గత మూడు సంవత్సరాలుగా ప్రతిష్టంభన నెలకొంది. ఇరు దేశాల సరిహద్దుల్లో వాస్తవాధీన రేఖ విషయంలో ఉద్రిక్తతల కారణంగా అన్ని స్థాయిలలో సంబంధాలు క్షీణించాయి. 2020 నుండి తూర్పు లడఖ్‌లో సరిహద్దు సమస్యలను పరిష్కరించడానికి ఇరుపక్షాలు ఇప్పటివరకు 19 రౌండ్ల చర్చలు జరిపినా పరిస్థితుల్లో మార్పు రాలేదు.

## నేపాల్‌లో మరో బస్సు ప్రమాదం..

### - ఆరుగురు భారతీయులతో సహా ఏడుగురి మృతి. 19 మందికి గాయాలు..

నేపాల్: నేపాల్‌లోని మాధేష్ ప్రావిన్స్‌లోని పర్వత రహదారికి 50 మీటర్ల దూరంలో గురువారం తెల్లవారు జామున రాజస్థాన్ నుండి యాత్రికులను తీసుకెళ్తున్న బస్సు సిమారా సబ్-మెట్రోపాలిటన్ సిటీ వద్ద చురియమై ఆలయానికి దక్షిణంగా నదీతీరం వద్ద రోడ్డుపై 50 మీటర్ల దూరంలో పడిపోయినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు భారతీయులతో పాటు ఒక నేపాల్ పౌరుడు కూడా మృతి చెందగా, మరో 19 మంది గాయపడ్డారు. యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు నది ఒడ్డున అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. అందులో మొత్తం 26 మంది ప్రయాణికులు ఉన్నారు బస్సు డ్రైవర్ జిలామీ ఖాన్‌తో సహా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని బారా జిల్లా పోలీసు కార్యాలయ చీఫ్‌గా ఉన్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హెమంత్రీంద్ర బోగటి తెలిపారు. గాయపడిన వారందరూ పక్కనే ఉన్న మక్వాన్‌పూర్ జిల్లా హెతౌడాలోని వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని పోలీసులు తెలిపారు. దేశవ్యాప్తంగా రహదారి సౌకర్యాలు బాగుండకపోవడంతో నేపాల్‌లో రోడ్డు ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. బుధవారం, నేపాల్‌లోని బాగ్మతి ప్రావిన్స్‌లో ప్రయాణీకుల బస్సు ప్రధాన రహదారిపై నుండి జారిపడి నదిలోకి పడిపోవడంతో ఎనిమిది మంది మరణించగా 15 మంది గాయపడ్డారు. ఖాట్మండు నుండి పోఖారాకు వెడుతున్న బస్సు ధాడింగ్ జిల్లాలోని చాలిసే వద్ద త్రిశూలి నదిలో పడిపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది.

### జపాన్ వెంటనే ఫుకుషిమా నీటి విడుదలను నిలిపివేయాలని ఉత్తర కొరియా పేర్కొంది

సియోల్: జపాన్ పసిఫిక్ మహాసముద్రంలోకి శుద్ధి చేసిన నీటిని విడుదల చేయడం ప్రారంభించిన కొన్ని గంటల తర్వాత, శిథిలమైన ఫుకుషిమా అణు విద్యుత్ ప్లాంట్ నుండి మురుగునీటి విడుదలను జపాన్ వెంటనే నిలిపివేయాలని ఉత్తర కొరియా గురువారం తెలిపింది. ఉత్తర కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదలను విమర్శించింది, ఇది "మానవత్వానికి వ్యతిరేకంగా క్షమించరాని నేరం" అని పేర్కొంది, దీనికి జపాన్ జవాబుదారీగా ఉంటుంది. మానవజాతి జీవితాలు, భద్రత మరియు భవిష్యత్తును తీవ్రంగా బెదిరించే రేడియో ధార్మిక వ్యర్థ జలాల ప్రమాదకరమైన విడుదలను జపాన్ వెంటనే ఉపసంహరించుకోవాలి అని ప్రకటన పేర్కొంది.

## విమాన ప్రమదంలో వాగ్నర్ చీఫ్ ప్రిగోజిన్ మృతి..



వాగ్నర్ చీఫ్ ప్రిగోజిన్ ప్రయాణించిన ఎంబ్రేర్ లీగసీ 600 ఎగ్జిక్యూటివ్ జెట్ కుప్పకూలిన విషయం తెలిసిందే. అయితే, ప్రమాదానికి 30 సెకన్ల ముందు వరకూ ఈ విమానంలో ఎలాంటి సాంకేతిక సమస్య తలెత్తలేదని ఫ్లైట్ ట్రాకింగ్ డేటా ప్రకారం తెలుస్తోంది. చివరి క్షణాల్లో ఆ విమానం ఒక్కసారిగా కుప్పకూలినట్లు సమాచారం. పొగలు వెలువరిస్తూ విమానం వేగంగా కిందకు వచ్చి కూలిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఒక దశలో 30వేల అడుగుల ఎత్తుకు వెళ్లిందని.. కేవలం 30 సెకన్లలోనే విమానం 28వేల అడుగుల ఎత్తు నుంచి 8వేల అడుగులకు పడిపోయిందని వెల్లడించింది. ఆ తర్వాత కొద్ది సెకన్లకే విమానం కుప్పకూలిందని అన్నారు. ఈ ప్రమాదం క్షణాల్లో జరిగిపోయిందని ఫ్లైట్ రాడార్ 24 ప్రతినిధి పెట్‌చెనిక్ చెప్పారు. విమానం ఉన్నట్టుండి నిలువుగా కిందకు వచ్చిందని.. 30 సెకన్ల ముందు వరకు కూడా ఈ విమానంలో సమస్య ఉన్నట్లు ఎలాంటి సంకేతాలు రాలేదని తెలిపారు.

## సౌదీ అరేబియాలో ఈదురు గాలులు..



సౌదీ అరేబియా లోని ప్రధాన నగరాల్లో తీవ్ర గాలులు, ఉరుములు, మెరుపులు కాసేపు విధ్వంసం సృష్టించాయి. ఆధ్యాత్మికంగా ప్రసిద్ధ నగరాలైన జెద్దా, మక్కాలలోనూ భీకర గాలులు, రోడ్లపై భారీ హోర్డింగులు, టవర్లు నేలకొరగడంతో తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. భారీ వస్తువులు సైతం ఆ గాలి తాకిడికి ఎగిరిపోయాయి. మక్కా మసీదులో ప్రార్థనకు వచ్చిన వారు కూడా గాలుల బారిన పడ్డారు. అయితే ఎవరికీ గాయాలు కాలేదు. రోడ్లపై నడుస్తూ ఉండగానే కొంత మంది గాల్లోకి ఎగిరి కిందపడిపోయారు. జెద్దాలో ఈ గాలులకు తోడు ఇసుక తుపాను ముంచెత్తింది. భారీ ఇసుక మేఘాలు నగరాన్ని కమ్మేశాయని సౌదీ అరేబియా వాతావరణ శాఖ తెలిపింది. మరో 24 గంటల పాటు అసాధారణ వాతావరణ పరిస్థితులు తలెత్తే అవకాశముందని అలర్ట్ జారీ చేసింది. మదీనా, మక్కా, అసిర్, జాజన్, అల్ బహా తదితర నగరాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. వర్షసూచనతో అధికారులు అలర్టయ్యారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని క్షిప్తి చేశారు. ముఖ్యంగా మక్కా, ధువల్, జెద్దా, రబీగ్ గవర్నరేట్ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## కాలిఫోర్నియాలో కాల్పులు.. ఐదుగురి మృతి



న్యూయార్క్: కాలిఫోర్నియాలో మరోసారి కాల్పుల మోత మోగింది. భార్యపై కోపంతో భర్త కాల్పులకు పాల్పడిన ఘటన కాలిఫోర్నియాలోని అరెంజ్ కౌంటీలోని ప్రముఖ బైకర్స్ బార్ వద్ద చోటుచేసుకుంది. అమెరికా కాలమానం ప్రకారం.. బుధవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో పలువురు మృతిచెందగా.. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. నిందితుడు రిటైర్డ్ పోలీసు అధికారి అని అమెరికా మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. తనను దూరం పెడుతున్న భార్యను లక్ష్యంగా చేసుకుని నిందితుడు ఈ కాల్పులకు తెగబడినట్లు తెలుస్తోంది. కాల్పుల ఘటన గురించి సమాచారం అందగానే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. నిందితుడిని అడ్డుకునేందుకు పోలీసులు జరిపిన కాల్పుల్లో అతడు హతమయ్యాడు. ఈ ఘటనలో మొత్తం 11 మందిపై కాల్పులు జరగ్గా.. నిందితుడు సహా ఐదుగురు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన మరో ఆరుగురిని ఆసుపత్రికి తరలించారు.